తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
మెదక్ - మహబూబ్‌నగర్
సంగారెడ్డి | సిద్దిపేట
జోగులాంబ గద్వాల
వనపర్తి | నారాయణపేట
నాగర్ కర్నూల్
శుక్రవారం
16 అక్టోబర్ 2026



## దసరా సెలవుల ప్రభావం..
# 44వ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ!

**మహబూబ్‌నగర్ నుంచి హైదరాబాద్ వైపు జనప్రవాహం.. బాలానగర్ మీదుగా వాహనాల బారులు!**

**బాలానగర్, అక్టోబర్ 15 (జనంసాక్షి):** దసరా సెలవుల నేపథ్యంలో 44వ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ ఒక్కసారిగా పెరిగింది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుంచి హైదరాబాద్ వైపు ప్రజలు పెద్ద సంఖ్యలో ప్రయాణాలు సాగిస్తుండటంతో బాలానగర్ మీదుగా వెళ్లే జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలు అధికమయ్యాయి. పండుగ సెలవులు ముగియడం, తిరిగి విధులు, వ్యాపారాలు, ఇతర పనుల నిమిత్తం హైదరాబాద్‌కు చేరుకునేందుకు ప్రజలు ప్రయాణాలు ప్రారంభించడంతో జాతీయ రహదారిపై ట్రాఫిక్ రద్దీ నెలకొంది.

దసరా పండుగను తమ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి సంతోషంగా జరుపుకునేందుకు హైదరాబాద్‌లో నివసించే పలువురు తమ స్వగ్రామాలకు వెళ్లారు. పండుగ వేడుకలు ముగియడంతో తిరిగి హైదరాబాద్



మిగతా 10లో..

బాట పట్టారు. దీంతో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని వివిధ గ్రామాల నుంచి హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాలతో 44వ జాతీయ రహదారిపై రద్దీ పెరిగింది. ముఖ్యంగా బాలానగర్ మండల పరిధిలోని జాతీయ రహదారిపై కార్లు, ద్విచక్ర వాహనాలు, ఇతర ప్రైవేట్ వాహనాలు పెద్ద సంఖ్యలో రాకపోకలు సాగిస్తున్నాయి.

**పండుగ సెలవులతో పెరిగిన రాకపోకలు...**

దసరా సెలవుల కారణంగా గత కొన్ని రోజులుగా సొంతూళ్లకు వెళ్లిన ప్రజలు తిరుగు ప్రయాణం ప్రారంభించడంతో జాతీయ రహదారిపై వాహనాల సంఖ్య పెరిగింది. హైదరాబాద్‌లో ఉద్యోగాలు చేసేవారు, వ్యాపారులు, విద్యార్థులు, ఇతర పనుల నిమిత్తం నగరంలో నివసించేవారు తిరిగి తమ గమ్యస్థానాలకు చేరుకునేందుకు ప్రయాణిస్తున్నారు. దీంతో మహబూబ్‌నగర్ నుంచి హైదరాబాద్ వైపు వెళ్లే మార్గంలో వాహనాల రాకపోకలు పెరిగి రహదారి రద్దీగా మారింది.

ఒకవైపు పండుగ ప్రయాణాలు, మరోవైపు నిత్యం రాకపోకలు సాగించే వాహనాలతో జాతీయ రహదారిపై ట్రాఫిక్ ఒత్తిడి పెరుగుతోంది. వాహనాలు అధిక సంఖ్యలో

# రైతు బీమా బంద్ చేసి రైతు కుటుంబాల ఉసురు పోసుకుంటున్నరు

మిగతా 9లో..

- రేవంత్ తీరుతో 3వేల రైతు కుటుంబాలు రోడ్డున పడే దుస్థితి
- రైతు బీమా అమలు చేయకుంటే సీఎం ఇల్లు ముట్టడిస్తాం
- రైతులకు నీళ్లు, కరెంట్ ఇవ్వలేక చేతులెత్తేసింది కాంగ్రెస్ ప్రభుత్వం
- ముఖ్యమంత్రి, డిప్యూటీ సీఎం వైఫల్యం రాష్ట్రానికి శాపంగా మారింది
- మీ చేతగాని తనాన్ని అధికారులపై వేసి తప్పించుకుంటారా
- మాజీ మంత్రి, బిఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు



**సిద్దిపేట బ్యూరో, అక్టోబర్ 15 (జనంసాక్షి):** రైతు బీమా పథకాన్ని నిలిపివేసి కాంగ్రెస్ ప్రభుత్వం రైతు కుటుంబాలకు అన్యాయం చేస్తోందని మాజీ మంత్రి, బీఆర్ఎస్ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ హరీశ్ రావు ఆరోపించారు. రాష్ట్రవ్యాప్తంగా రైతు బీమా అందక ఇబ్బందులు పడుతున్న సుమారు 3 వేల కుటుంబాలకు వెంటనే రూ.5 లక్షల పరిహారం చెల్లించాలని, పథకాన్ని యథావిధిగా కొనసాగించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో బాధిత కుటుంబాలతో కలిసి సీఎం ఇల్లు, సచివాలయాన్ని ముట్టడిస్తామని హెచ్చరించారు.

సిద్దిపేటలో రైతు బీమా అందని 22 మంది రైతు కుటుంబాలతో హరీశ్ రావు సమావేశమయ్యారు. వారితో కలిసి భోజనం చేసి, వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. రైతు బీమా కింద అందాల్సిన రూ.5 లక్షల సాయం అందక ఎదుర్కొంటున్న ఇబ్బందులను బాధితులు ఆయనకు వివరించారు.

# మున్సిపాలిటీల సమగ్ర అభివృద్ధి ధ్యేయం

- శానిటేషన్ పటిష్టంగా అమలు కావాలి
- తడి చెత్త - పొడి చెత్త వేరు చేసి ప్రజలు అందించే విధంగా చూడాలి
- మున్సిపల్ కమిషనర్స్ ప్రజా జీవనంలో ప్రజలతో భాగస్వామ్యం కావాలి
- నగరాభివృద్ధి పనులలో వేగం పెంచాలి
- పరిసర పరిశుభ్రతకు నిలయాలుగా మున్సిపాలిటీలు తయారు కావాలి
- జిల్లా అదనపు కలెక్టర్ నగేష్

మిగతా 10లో..



**మెదక్ బ్యూరో అక్టోబర్ 15 (జనంసాక్షి):** మున్సిపాలిటీల సమగ్ర అభివృద్ధి ధ్యేయంగా శానిటేషన్ పై పటిష్ట ప్రణాళిక ద్వారా ముందుకు పోతూ తడి చెత్త - పొడి చెత్త వేరు చేసి ప్రజలు అందించే విధంగా అవగాహన కల్పించాలని మున్సిపల్ కమిషనర్స్ ప్రజా జీవనంలో ప్రజలతో భాగస్వామ్యం కావాలి నగరాభివృద్ధి పనులలో వేగం పెంచాలి. పరిసర పరిశుభ్రతకు నిలయాలుగా

# తాగునీటి కొరత రాకుండా ముందస్తు చర్యలు

- పంటల రక్షణకు రానున్న 15-20 రోజులు కీలకం
- నీటి వినియోగంలో ప్రణాళికాబద్ధంగా వ్యవహరించాలి: సీఎస్ సంజయ్ జాజు



మిగతా 10లో..

**సంగారెడ్డి బ్యూరో, పుల్కల్ అక్టోబర్ 15 (జనంసాక్షి):** ఎల్‌నినో ప్రభావంతో వర్షాభావ పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో తాగునీటి కొరత తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి సంజయ్ జాజు అధికారులను ఆదేశించారు. ప్రస్తుత పంటలను కాపాడేందుకు వ్యవసాయ, విద్యుత్, నీటిపారుదల శాఖలు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. గురువారం సంగారెడ్డి జిల్లాలో పర్యటించిన సీఎస్ తొలుత సింగూరు జలాశయంలో నీటి నిల్వలను పరిశీలించారు.

అనంతరం పుల్కల్ మండలం పెద్దారెడ్డిపేటలోని నీటి శుద్ధి కేంద్రంలో ట్రాన్స్‌కో సీఎండీ జితేష్ వి. పాటిల్, కలెక్టర్ ప్రతీక్ జైన్, ఎస్పీ పరితోష్ పంకజ్, నారాయణఖేడ్ ఎమ్మెల్యే సంజీవ్ రెడ్డి, వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు.

సంగారెడ్డి, కామారెడ్డి, నిజామాబాద్, మెదక్ జిల్లాల్లో తాగునీటి సరఫరాకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని సూచించారు. సింగూరు, మంజీరా జలాశయాల్లో నీటి నిల్వలు, భూగర్భ జలాల పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని నీటిని ప్రణాళికాబద్ధంగా

# పోలీస్ దర్బార్ నిర్వహించిన జిల్లా ఎస్పీ వినీత్

- పోలీస్ సిబ్బంది సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఎస్పీ

మిగతా 10లో..



**నారాయణపేట జిల్లా బ్యూరో అక్టోబర్ 15 (జనంసాక్షి):** నారాయణపేట జిల్లా ఎస్పీ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్‌లో జిల్లా ఎస్పీ డాక్టర్ వినీత్ జిల్లా ఆర్మడ్ రిజర్వ్ పోలీస్ సిబ్బందితో పోలీస్ దర్బార్ నిర్వహించారు. ఈ సంద ర్భంగా పోలీస్ సిబ్బందికి సంబంధించిన సర్వీసు అంశాలు, విధి నిర్వహణలో ఎదురవుతున్న సమస్యలు, ఇతర ఇబ్బం దులను ఎస్పీ స్వయంగా అడిగి తెలుసుకున్నారు.

సిబ్బంది తమ సర్వీసుకు సంబంధించిన సమస్యలు, విధి నిర్వహణలో ఎదుర వుతున్న ఇబ్బందులు, విధుల కేటాయింపు తదితర అంశాలను ఎస్పీ దృష్టికి తీసుకురాగా, వాటిని క్షుణ్ణంగా పరిశీ లించి, నిబంధనల ప్రకారం పరిష్కరించేందుకు అవస రమైన చర్యలు తీసుకుం టామని హామీ ఇచ్చారు. పోలీస్ సిబ్బంది ఎదుర్కొం టున్న సమస్యలను తెలుసుకొని, వాటికి తగిన పరిష్కార మార్గాలను చూపించేందుకు పోలీస్ దర్బార్ ఒక మంచి వేదికగా ఉపయోగపడుతుందని తెలిపారు.

**ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..** జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో ఆర్మడ్ రిజర్వ్ పోలీసుల పాత్ర ఎంతో కీలకమని, వారు అందిస్తు న్న సేవలు అభినంద నీయమని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఇదే అంకితభావంతో, క్రమ శిక్షణతో పనిచేస్తూ జిల్లా పోలీస్ శాఖకు, తెలంగాణ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచిం చారు.పోలీస్ శాఖలో క్రమశిక్షణ, సమయపాలన అత్యంత ముఖ్యమైనవని, ప్రతి పోలీస్ సిబ్బంది వాటి ని తప్పనిసరిగా పాటిం చాలని ఎస్పీ స్పష్టం చేశా రు. విధులకు సకాలంలో హాజరుకావడం,

# జయమ్మ రిజర్వాయర్ నిర్మాణంతో పేట ప్రాంతం సస్యశ్యామలం

- కుంభం శివకుమార్ రెడ్డి
- ఈ ప్రాజెక్టు చిట్టెం నర్సిరెడ్డికి అంకితం
- భూములు కోల్పోయిన ప్రతి రైతుకు న్యాయం జరిగేలా కృషి చేస్తాం
- ప్రాజెక్టు కోసం భూములు ఇచ్చిన రైతుల త్యాగాలను మరువం

మిగతా 10లో..

**నారాయణపేట జిల్లా బ్యూరో అక్టోబర్ 15(జనంసాక్షి):** మక్తల్-నారాయణపేట-కొడంగల్ లిఫ్ట్ ఇరిగేషన్ పథకంలో భాగంగా నారాయణపేట మండలం పెరపల్లి గ్రామంలోని జయమ్మ చెరువులో జయమ్మ రిజర్వాయర్ నిర్మాణ పనులకు గురువారం నారాయణపేట జిల్లా మాజీ డిసీసీ అధ్యక్షులు కుంభం. శివకుమార్ రెడ్డి, జిల్లా ఆడిషనల్ కలెక్టర్ శ్రీను, ఇరిగేషన్ శాఖ ఎస్. ఈ సత్యనారాయణ లు రైతులతో కలసి భూమి పూజ కార్యక్రమం నిర్వహిం చారు.అనంతరం గ్రామ సర్పంచ్ ఆంజనేయులు అధ్యక్షతన ఏర్పాటు చేసిన బహిరంగ సభ లో రైతులను ఉద్దేశించి మాజీ డీసీసీ అధ్యక్షులు కుంభం శివకుమార్ రెడ్డి మాట్లాడుతూ, జయమ్మ రిజర్వాయర్ ఈ ప్రాంత ప్రజల చిరకాల స్వప్నమని, ఎన్నో ఏళ్ల పోరాటం, రైతుల త్యాగాల ఫలితంగా ఈ రోజు నిర్మాణ పనులు ప్రారంభమవుతున్నాయని అన్నారు.



**నాలుగు దశాబ్దాల పోరాటానికి ఫలితం...**

జయమ్మ చెరువును రిజర్వాయర్‌గా మార్చాడానికి కోసం ఎన్నో కష్టాలు, అవమానాలు, ఆటంకాలను ఎదుర్కొంటూ పోరాటం సాగించామని కుంభం శివకుమార్ రెడ్డి తెలిపారు. ఆరోజు అధికారంలో ఉన్న కొందరు అవగాహన లేకుండా జయమ్మ చెరువు గురించి మాట్లాడారని,అభివృద్ధి చేయడం చేతకాక, రాజకీయాలు చేశారని ఆరోజే ఒక్క అవకాశం వస్తే ఈ ప్రాంతానికి సాగునీరు తీసుకొచ్చి ఎలా అభివృద్ధి చేయాలో చేసి చూపిస్తామని ఆరోజు చెప్పిన మాట ప్రకారం ఈరోజు ప్రాజెక్టు రిజర్వాయర్ నిర్మాణం చేపట్టామన్నారు. రాజకీయాల్లో ఎన్నో ఒడిదుడుకులు ఎదురైనా పట్టించుకోకుండా ఈ ప్రాంత అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పని చేస్తున్నామన్నారు. పేర్కొన్నారు. దివంగత నార్సిరెడ్డి గారి ఆశయ

## మృతి చెందిన రైతు శంకర్ కుటుంబాన్ని పరామర్శించిన ఎంపీ



**శివ్వంపేట, అక్టోబర్ 15 (జనంసాక్షి):** శివ్వంపేట మండలంలోని భీమ్లా తాండ గ్రామపంచాయతీ పరిధిలోని శంకర్ తండా లో మాలోత్ శంకర్ అనే రైతు తన వరి పొలం ఎండిపోయిందని బెంగతో మన స్థాపం చెంది తన పొలంలో ఉన్న చెట్టుకు ఉరేసుకొని చనిపోయాడు. పార్టీ శ్రేణుల ద్వారా ఈ విషయం తెలుసుకున్న మెదక్ పార్లమెంట్ సభ్యులు రఘునందన్ రావు బీజేపీ నాయకులతో గురువారం బాధిత రైతు కుటుంబాన్ని పరామర్శించి, ఆర్థిక సహాయం చేశారు. అనంతరం ఎంపీ మాట్లాడుతూ మృతుడు రైతు శంకర్ కుటుంబానికి రాష్ట్ర ప్రభుత్వం 50 లక్షల ఎక్స్ గ్రేషియా అలాగే ఒక ప్రభుత్వ ఉద్యోగాన్ని ఇవ్వాలన్నారు. తాను సాగు చేసిన వరి పంటకు తగిన నీరులేక వరి పంట కళ్ళ ముందే ఎండిపోయిందన్నా ఆవేదనతో రైతు ఆత్మహత్య చేసుకోవడం జరిగిందన్నారు. విద్యుత్ సరఫరాలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని రఘునందన్ రావు విమర్శించారు. ఈ సమయంలో ఆయన వెంట భారతీయ జనతాపార్టీ జిల్లా కార్యదర్శి అశోక్ సాదుల, మండల అధ్యక్షులు పెద్దపులి రవి, భీమ్లా తాండ సర్పంచ్ లక్ష్మీ దుర్గ నాయక్, ఉప సర్పంచ్ కంస వెంకటేష్ నాయక్, జిల్లా కార్యదర్శి ఎరుకల భిక్షపతి, జిల్లా కోశాధికారి ఆంజనేయులు గౌడ్, మండల ఉపాధ్యక్షులు గోప్యానాయక్, దుబ్బ శేఖర్, మామిడి నర్సారెడ్డి, జిల్లా ఎస్టీ మోర్చా కార్యదర్శి విఠల్ తదితరులు పాల్గొన్నారు.

### చిన్న ఘనపూర్‌లో

## అభివృద్ధి పనుల ప్రారంభానికి ఆవుల రాజిరెడ్డి రాక

### కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగుల గారి మల్లేశం గౌడ్



**కొల్చారం, అక్టోబర్ 15 (జనంసాక్షి):** కొల్చారం మండలంలోని చిన్న ఘనపూర్ గ్రామపంచాయతీ పరిధిలో అక్టోబర్ 16న పలు అభివృద్ధి కార్యక్రమాలు నిర్వహించనున్నారు. నర్సాపూర్ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి ఆవుల రాజిరెడ్డి శుక్రవారం మధ్యాహ్నం 12 గంటలకు గ్రామానికి రానున్నారని కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగుల గారి మల్లేశం గౌడ్ తెలిపారు. రాజిరెడ్డి సహకారంతో మంజూరైన పలు అభివృద్ధి పనులను పర్యవేక్షించడానికి, అనంతరం తన సొంత నిధులతో నూతనంగా ఏర్పాటు చేసిన బస్ షెల్టర్‌ను స్థానిక సర్పంచ్ చందాపురం మధుసూదన్ రెడ్డి, మండల కాంగ్రెస్ నాయకుల సమక్షంలో రిబ్బన్ కట్ చేసి, కొబ్బరికాయ కొట్టి ప్రారంభించి ప్రజలకు అంకితం చేయనున్నారు. అలాగే పూర్తయిన ఇందిరమ్మ ఇంటిని సైతం ప్రారంభించనున్నారు. ఈ కార్యక్రమానికి కొల్చారం మండల కాంగ్రెస్ పార్టీ కార్యవర్గ సభ్యులు, సర్పంచులు, ఉపసర్పంచులు, వార్డు సభ్యులు, సింగిల్ విండో చైర్మన్లు, డైరెక్టర్లు, యువజన కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, రాజిరెడ్డి అభిమానులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగులగారి మల్లేశం గౌడ్ కోరారు.

### శ్రీ లలితా త్రిపుర సుందరి దేవిగా

## దర్శనం ఇచ్చిన ముమ్మాదేవి



**రాయికోడు, అక్టోబర్ 15 (జనంసాక్షి):** మండల కేంద్రమైన రాయికోడు తోపాటు మండలంలోని జంబిగి, శంషాద్దీన్పూర్, ఇటుకపల్లి, సింగీతం పిప్పడుపల్లి, హస్నాబాద్, రాయిపల్లి, ఔరంగ నగర్, తదితర గ్రామాలలో దేవి నవరాత్రి మహోత్సవ కార్యక్రమాలు అంగరంగ వైభవంగా జరుగుతున్నాయి.ఐదవ రోజైన గురువారం శ్రీ లలిత త్రిపుర సుందరి దేవిగా అమ్మవారు భక్తులకు దర్శనమిచ్చారు. ఆయా గ్రామాలను అమ్మవారి మండపాల వద్ద అర్చకులు ప్రత్యేక పూజలు నిర్వహించి భక్తులకు తీర్థప్రసాదరణ చేశారు పలు గ్రామాలలో, భజన కీర్తనలు, కుంకుమార్చన, మహిళలు పలు సాంస్కృతిక కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో పలువురు అర్చకులతో పాటు భజన భక్తులు, ఆయా గ్రామాల పెద్దలు,తదితరులు పాల్గొన్నారు.

### డా. బి.వి. రాజు జయంతి

## సందర్భంగా రక్తదాన శిబిరం

- ఎన్టీఆర్ ట్రస్ట్ సహకారంతో బి.వి. రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో నిర్వహణ



**నర్సాపూర్, అక్టోబర్ 15 (జనంసాక్షి):** పద్మభూషణ్ డా. బి.వి. రాజు 106వ జయంతిని పురస్కరించుకుని నర్సాపూర్‌లోని బి.వి. రాజు ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో గురువారం, ఎన్టీఆర్ ట్రస్ట్ సహకారంతో రక్తదాన శిబిరాన్ని నిర్వహించారు. సామాజిక సేవ, మానవతా విలువలను పెంపొందించడంతోపాటు అత్యవసర సమయాల్లో రక్తం అవసరమైన వారికి సహాయం అందించాలనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.సమాజ సేవకు విశేష కృషి చేసిన డా. బి.వి. రాజు ఆశయాలకు అనుగుణంగా నిర్వహించిన ఈ శిబిరం ద్వారా విద్యార్థుల్లో సేవాభావం, సామాజిక బాధ్యత, మానవతా దృక్పథాన్ని పెంపొందించేందుకు నిర్వాహకులు కృషి చేశారు. యువత ఇలాంటి సేవా కార్యక్రమాల్లో చురుగ్గా పాల్గొనడం ద్వారా సమాజానికి ఎంతో మేలు జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపాల్ సంజయ్ దూబే, డైరెక్టర్ లక్ష్మీ ప్రసాద్, సమాచార సాంకేతిక విభాగాధిపతి దశరథ రామయ్య, వివిధ విభాగాల అధిపతులు, జనరల్ మేనేజర్ బాపి రాజు, ఏజియన్ ఫైనాన్స్‌కు చెందిన కాంతారావు, అధ్యాపక సమన్వయకర్త కృష్ణ ప్రసన్న, విద్యార్థి సమన్వయకర్తలు ఉత్తేజ్, హర్షిత్ తదితరులు పాల్గొన్నారు.

## పండుగ సాయన్న జయంతిని అధికారికంగా నిర్వహించాలి

### జిల్లా అధికారులకు వినతిపత్రం సమర్పించిన పులిమామిడి రాజు





**సంగారెడ్డి బ్యూరో అక్టోబర్ 15 (జనంసాక్షి):** తెలంగాణ వీరయోధుడు, పేదల పక్షాన నిలిచి పోరాడిన పండుగ సాయన్న జయంతి వేడుకలను సంగారెడ్డి జిల్లాలో అధికారికంగా ఘనంగా నిర్వహించాలని ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయకుడు, సంగారెడ్డి ఎమ్మెల్యే పోటీ అభ్యర్థి పులిమామిడి రాజు జిల్లా అధికారులను కోరారు. ఈ మేరకు కలెక్టరేట్‌లో జిల్లా వెనుకబడిన తరగతుల సంక్షేమ అధికారి జగదీష్‌కు వినతిపత్రం సమర్పించారు.

ప్రభుత్వ ఆదేశాల మేరకు అక్టోబర్ 22న నిర్వహించనున్న పండుగ సాయన్న జయంతి వేడుకలను పూర్తి అధికారిక లాంఛనాలతో నిర్వహించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణలో 'రాబిన్‌హుడ్'గా పేరుగాంచిన పండుగ సాయన్న పోరాట స్ఫూర్తి, త్యాగాలను భావి తరాలకు తెలియజేసేలా ఉత్సవాలను నిర్వహించాలని సూచించారు.

పండుగ సాయన్న జయంతి, వర్ధంతి వేడుకలను ఏటా అధికారికంగా నిర్వహించేందుకు రాష్ట్ర ప్రభుత్వం జీవో నంబర్ 1217 జారీ చేయడం పట్ల హర్షం వ్యక్తం చేశారు. ఈ నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలిపారు. జిల్లాలో వేడుకలు విజయవంతమయ్యేలా అధికారులు తగిన ఏర్పాట్లు చేయాలని కోరారు.

**నీలం మధుకు ఎమ్మెల్సీ పదవి కల్పించాలి...**

ముదిరాజ్ సామాజిక వర్గానికి చెందిన నాయకుడు నీలం మధుకు ఎమ్మెల్సీ పదవి కల్పించాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిని కోరినట్లు పులిమామిడి రాజు తెలిపారు. ముదిరాజ్ సామాజిక వర్గానికి రాజకీయంగా తగిన ప్రాధాన్యం కల్పించి, సముచిత గుర్తింపు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో తెర్పోల్ సర్పంచ్ సతీష్ ముదిరాజ్, ముదిరాజ్ సంఘం పట్టణ అధ్యక్షుడు జనార్దన్‌తో పాటు ఈశ్వర్, బొట్టు వెంకన్న, గుణాకర్, శ్రీనివాస్, తిర్మల్, రామకృష్ణ, సాయికిరణ్, ఆనంద్, గవ్వల కేశవ్, సుధాకర్, రాజేష్, బస్వరాజ్ తదితర జిల్లా, మండల, యువ నాయకులు, వివిధ గ్రామాలకు చెందిన ముదిరాజ్ సంఘం ప్రతినిధులు, ప్రజలు పాల్గొన్నారు.

## సమీక్షాలో ముక్త కంఠంతో వివరించి

- పండుగ వేళ పాలపిట్టను బంధించవద్దు



**పాపన్నపేట, అక్టోబర్ 15 (జనంసాక్షి):** విద్యుత్ అంతరాయం లేకుండా వరి పంటల సాగుకు ఆ శాఖ అధికారులు తగు విద్యుత్ సరఫరా చేయాలని సర్పంచులు ముక్త కంఠంతో అధికారులకు వివరించారు. గురువారం పాపన్నపేట ఎంపీడీవో కార్యాలయంలో గ్రామ అభివృద్ధి సమీక్ష సమావేశ కార్యక్రమాన్ని నిర్వహించారు. రహదారులు,జాబ్ కార్డు,నీటి,విద్యుత్,ఆర్టీసీ తదితర సమస్యలు పరిష్కారించాలని,బతుకమ్మ చీరలు మహిళలందరికీ అందించాలని సర్పంచులు అధికారులను కోరారు. దసరా పండుగ వేళ పాలపిట్టను బంధించడం సరికాదని ఫారెస్ట్ బీట్ అధికారి అర్జున్ సమావేశంలో అన్నారు. కోతులు,అటవీ పందుల బెడద,అటవీ స్థల సేకరణకు గ్రామపంచాయతీలో తీర్మానం చేసి జిల్లా అధికారులకు పంపిస్తే పరిశీలించి నిర్ణయం తీసుకుంటారని తెలిపారు. కార్యక్రమంలో డీపీఓ యాదయ్య, ఎంపీడీవో విష్ణువర్ధన్,తహశీల్దార్ సతీష్ కుమార్, ఎంఈఓ ప్రతాప రెడ్డి, డిఈ నరేష్, అటవీ శాఖ బీట్ అధికారిణి శారద, ఆర్అండ్ బిఏఈ రవికుమార్, పశువైద్యాధికారి సౌమ్య, ఏపీఎం దత్తాత్రి,సర్పంచుల ఫోరమ్ మండలాధ్యక్షుడు వెంకటేశం, సర్పంచులు.. శ్రీధర్,శేఖర్,అంజయ్య,సాయిరెడ్డి,శ్రీను,పావని గౌడ్, పంకజ కాశీనాథ్,రజిత,స్వప్న,విజయ దుర్గా పాల్గొన్నారు.

## బీరంగూడలో అభివృద్ధి పనులకు వేగం

- కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలో మౌలిక వసతుల అభివృద్ధికి ప్రాధాన్యత



**అమీన్పూర్, అక్టోబర్ 15 (జనంసాక్షి):** సంగారెడ్డి జిల్లా అమీన్‌పూర్ పట్టణ పరిధిలోని బీరంగూడ డివిజన్ పరిధిలో అభివృద్ధి పనులు వేగం పెరిగిందని పట్టణ కాంగ్రెస్ అధ్యక్షుడు శశిధర్ రెడ్డి పేర్కొన్నారు. గురువారం బీహెచ్ఈఎల్ మెట్రో కాలనీలోని రోడ్ నంబర్ 9, 12, 13 ప్రాంతాల్లో జరుగుతున్న సీసీ రోడ్ల నిర్మాణ పనులను ఆయన పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పటాన్‌చెరు నియోజకవర్గ కాంగ్రెస్ ఇన్‌చార్జి కాటా శ్రీనివాస్ గౌడ్ చొరవతో, జిల్లా ఇన్‌చార్జి మంత్రి వివేక్ వెంకటస్వామి గతంలో శంకుస్థాపన చేసిన అభివృద్ధి పనుల్లో భాగంగా ఈ రోడ్ల నిర్మాణం కొనసాగుతోంది.

ప్రజా పాలనలో కాంగ్రెస్ ప్రభుత్వం పట్టణాలు, కాలనీల్లో మౌలిక వసతుల కల్పనకు ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. కాటా శ్రీనివాస్ గౌడ్ సహకారంతో బీరంగూడ డివిజన్‌లో అభివృద్ధి పనులు వేగంగా కొనసాగుతున్నాయని పేర్కొన్నారు.

బీరంగూడ డివిజన్ పరిధిలో ప్రస్తుతం జరుగుతున్న పనులను నాణ్యతతో పూర్తి చేయడంతో పాటు, పెండింగ్‌లో ఉన్న అభివృద్ధి పనులను త్వరలో పూర్తి చేసేందుకు కృషి చేస్తామన్నారు.

ఈ కార్యక్రమంలో బీరంగూడ దేవాలయ చైర్మన్ సుధాకర్ యాదవ్, అమీన్‌పూర్ పట్టణ కాంగ్రెస్ జనరల్ సెక్రటరీ రమేష్ యాదవ్,మార్కెట్ డైరెక్టర్ ఈశ్వర్ రెడ్డి,ఆత్మ కమిటీ డైరెక్టర్ రాజు, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు నవీన్, నాయకులు శ్రీనివాస్, నర్సింహులు, శ్రీనివాస్ గౌడ్, హన్మంతు, రమేష్, వెంకట్, చుక్క రెడ్డి, సురేష్ నాయక్ పాల్గొన్నారు.

## బీరంగూడ డివిజన్
# బీజేపీ అధ్యక్షుడిగా ఈర్ల రాజు

**అమీన్పూర్, అక్టోబర్ 15 (జనంసాక్షి):** భారతీయ జనతా పార్టీ బీరంగూడ డివిజన్ అధ్యక్షుడిగా ఈర్ల రాజు నియమితులయ్యారు. గురువారం జిల్లా అధ్యక్షురాలు గోదావరి అంజిరెడ్డి, మెదక్ ఎంపీ రఘునందన్ రావు చేతుల మీదుగా నియామక పత్రాన్ని అందుకున్నారు. ఈ సందర్భంగా రాజు మాట్లాడుతూ తనపై నమ్మకంతో బాధ్యతలు అప్పగించిన పార్టీ నాయకుల విశ్వాసాన్ని నిలబెట్టుకుంటానన్నారు. డివిజన్ పరిధిలో పార్టీ బలోపేతానికి, ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని తెలిపారు. ప్రజలకు అందుబాటులో ఉంటూ వారి సమస్యలను అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానన్నారు. తన నియామకానికి సహకరించిన రాష్ట్ర, జిల్లా నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# ఘనంగా బతుకమ్మ సంబరాలు

- **మండల మహిళా సమైక్య ఆవరణలో బతుకమ్మ ఆడుతున్న మహిళలు**



**నంగునూరు, అక్టోబర్ 9 (జనం సాక్షి):** పూలను పూజిస్తూ ప్రకృతిని ఆరాధించే బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తోంది. తరతరాలుగా వస్తున్న ఈ పూల పండుగను గురువారం మండల కేంద్రమైన నంగునూర్లో మండల సమైక్య ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ సంబరాలు నిర్వహించారు రంగు రంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయ పాటలు పాడుతూ మహిళలు చేసిన నృత్యాలు పండుగకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఆటపాటలతో పాటు తెలంగాణ సంస్కృతి, ప్రకృతి పరిరక్షణ, సంప్రదాయాల ప్రాముఖ్యతను తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది శ్రీనివాస్ లింగం ప్రేమలత శ్రీనివాస్ మల్లేశం సేనాపతి బాలరాజు ముజమ్మిల్ వివోఏలు మండల సమైక్య సంఘం సభ్యులు పాల్గొన్నారు.

## నాగ్దర్ పెద్ద చెరువు వద్ద
# బతుకమ్మ ఏర్పాట్ల పరిశీలన



**నిజాంపేట్, అక్టోబర్ 15 (జనంసాక్షి):** నిజాంపేట్ మండలం నాగ్దర్ గ్రామంలోని పెద్ద చెరువు వద్ద జరగనున్న సద్దుల బతుకమ్మ వేడుకల ఏర్పాట్లను ఎంపీడీవో సంగ్రామ్ గురువారం పరిశీలించారు. తెలంగాణ రాష్ట్ర పండుగ బతుకమ్మను ఘనంగా నిర్వహించేందుకు చేపడుతున్న ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు.

# శ్రీ గురుపీఠానికి తరలివచ్చిన భక్తులు



**శివ్వంపేట, అక్టోబర్ 15(జనంసాక్షి):** శివ్వంపేట మండలం గూడూరు గ్రామంలోని శ్రీ గురుపీఠం, శ్రీ శిరిడి సాయిబాబా ఆలయాలకు గురువారం ఉమ్మడి జిల్లాతో పాటు జంట నగరాల నుంచి భక్తులు తరలివచ్చారు. దత్తాత్రేయ స్వామి, సాయిబాబా మూలవిరాట్లకు ప్రత్యేక పూజలు, అభిషేకాలు, హారతులు నిర్వహించారు. అనంతరం భజనలు, సత్సంగం నిర్వహించి భక్తులకు అన్నదానం చేశారు. అన్నదాత రాజం భిక్షపతి యాదవ్ దంపతులను గురుపీఠం ట్రస్ట్ చైర్మన్ పెద్దగాని శివకుమార్ గౌడ్, రమాదేవి దంపతులు ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఆలయ పూజారులు, ట్రస్ట్ సభ్యులు పాల్గొన్నారు.

# రాజగోపాలపేట పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ఘనంగా బతుకమ్మ వేడుకలు

**నంగునూరు, అక్టోబర్ 15 (జనంసాక్షి):** సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం రాజగోపాలపేట ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను వైద్య సిబ్బంది ఘనంగా నిర్వహించారు. ఆస్పత్రి ఆవరణలో రంగురంగుల పూలతో బతుకమ్మలను పేర్చి, సంప్రదాయబద్ధంగా పూజలు నిర్వహించారు. అనంతరం బతుకమ్మ పాటలు పాడుతూ ఆటపాటలతో సందడి చేశారు. ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు, ఇతర వైద్య సిబ్బంది ఉత్సాహంగా పాల్గొన్నారు.

**ఆరోగ్య సిబ్బందిలో ఉత్సాహం...**

నిత్యం ప్రజలకు వైద్య సేవలందిస్తూ, ప్రభుత్వ ఆరోగ్య కార్యక్రమాల అమలులో నిమగ్నమయ్యే సిబ్బంది ఈ వేడుకల ద్వారా ఆనందంగా గడిపారు. గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు వైద్య సేవలు అందించడంలో ఏఎన్ఎంలు, ఆశా కార్యకర్తలు కీలకపాత్ర పోషిస్తున్నారని నిర్వాహకులు పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఎదురయ్యే ఒత్తిడిని పక్కన పెట్టి అందరూ కలిసి పండుగ జరుపుకోవడం వల్ల సిబ్బందిలో ఐక్యత, స్నేహభావం పెంపొందుతాయని తెలిపారు.



**సంప్రదాయాలను కాపాడుకోవాలి: డాక్టర్ ఉదయ్ కుమార్**

ఈ సందర్భంగా వైద్యాధికారి డాక్టర్ ఉదయ్ కుమార్ మాట్లాడుతూ, బతుకమ్మ పండుగ తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు. ప్రకృతిని, పూలను ఆరాధిస్తూ మహిళలు భక్తిశ్రద్ధలతో జరుపుకునే ఈ పండుగకు తెలంగాణ సంస్కృతిలో ప్రత్యేక స్థానం ఉందని పేర్కొన్నారు. ఇలాంటి పండుగలను అందరూ కలిసి జరుపుకోవడం ద్వారా పరస్పర స్నేహభావం, ఐక్యత పెరుగుతాయని తెలిపారు. ప్రజలకు నిరంతరం



వైద్య సేవలందించే సిబ్బంది విధి నిర్వహణతో పాటు తమ సంస్కృతి, సంప్రదాయాలకు కూడా ప్రాధాన్యమివ్వాలని సూచించారు. సిబ్బంది ఐకమత్యంతో పనిచేస్తూ ప్రజలకు మరింత మెరుగైన వైద్య సేవలు అందించాలని ఆకాంక్షించారు.

**ఆటపాటలతో సందడి...**

సంప్రదాయ దుస్తుల్లో పాల్గొన్న వైద్య సిబ్బంది బతుకమ్మల చుట్టూ ఆడిపాడుతూ వేడుకలను ఆనందంగా జరుపుకున్నారు. ఈ కార్యక్రమంలో సీహెచ్ఓ భాస్కర్ శివయ్య, హెచ్ఈఓ స్వామి, ఏఎన్ఎంలు శారద, రేణుక, పద్మ, రజిని, మంజుల, స్వర్ణలత, బాలలక్ష్మి, ఆరోగ్య సహాయకులు లింగం గౌడ్, మహేందర్, ల్యాబ్ టెక్నీషియన్ శ్రీనివాస్ రెడ్డి, ఫార్మసిస్ట్ కృష్ణ, వివిధ గ్రామాల ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా
# అబ్దుల్ కలాం జయంతి వేడుకలు



**టేక్మాల్, అక్టోబర్ 15 (జనంసాక్షి):** టేక్మాల్ మండలం బొడ్మట్‌పల్లి చౌరస్తాలో గురువారం డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని ఘనంగా నిర్వహించారు. ఆయన విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశానికి కలాం చేసిన సేవలను కొనియాడుతూ, ఆయనను ప్రజల రాష్ట్రపతి, భారత క్షిపణి పితామహుడిగా అభివర్ణించారు. సాధారణ కుటుంబంలో జన్మించి అత్యున్నత పదవిని అధిరోహించడం గొప్ప విషయమన్నారు. విద్యార్థుల అభ్యున్నతికి ప్రాధాన్యమిచ్చిన కలాం జీవితం యువతకు స్ఫూర్తిదాయకమని పేర్కొన్నారు. కార్యక్రమంలో రిటైర్డ్ ఎంఈఓ ధనుంజయ గౌడ్, ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## పిల్లుట్లలో
# ఘనంగా శివపార్వతుల కల్యాణం

- **వందలాదిగా హాజరైన భక్తులు**



**శివ్వంపేట అక్టోబర్ 15 (జనంసాక్షి):** దేవి శరన్నవరాత్రుల ఉత్సవాల భాగంగా శివ్వంపేట మండలం పిల్లుట్ల గ్రామంలో భవాని ఉత్సవ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దుర్గా భవాని ముందు ఉన్న ప్రాంగణంలో గురువారం ఘనంగా శివపార్వతుల కల్యాణ మహోత్సవం వైభవోపేతంగా నిర్వహించారు. అంతకుముందు గ్రామస్థులు, భక్తులు మండపంలో కొలువైన దుర్గా భవాని అమ్మవారిని దర్శనం చేసుకొని, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆ తర్వాత జరిగిన శివ పార్వతుల కళ్యాణ మహోత్సవానికి హాజరైన భక్తులందరికీ అన్నదానం చేశారు. అమ్మవారి ఆశీర్వాదం మా పై మా గ్రామం పై మా కుటుంబాల పై ఎల్లవేళలా ఉండాలని మనస్ఫూర్తిగా వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో పూజారి చండిక శర్మ, భవాని ఉత్సవ కమిటీ సభ్యులు, భక్తులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని తన్మయత్వం పొందారు.

# లక్ష్మాపూర్ గ్రామంలో విద్యుత్ వైరు తగిలి రైతు మృతి

**రామాయంపేట, అక్టోబర్ 15 (జనంసాక్షి):** మెదక్ జిల్లా రామాయంపేట మండలం లక్ష్మాపూర్ గ్రామంలో పొలంలో తెగిపడిన విద్యుత్ వైరు తగిలి రైతు నర్సుల సిద్దిరాములు (45) మృతి చెందాడు.పొలానికి వెళ్లిన సమయంలో గడ్డిలో పడిఉన్న వైరు కనిపించక విద్యుదాఘాతానికి గురై అక్కడికక్కడే ప్రాణాలు కోల్పోయాడు.విద్యుత్ శాఖ అధికారుల నిర్లక్ష్యమే ప్రమాదానికి కారణమని గ్రామస్తులు ఆరోపించారు. మృతుడికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. ఈ మేరకు రామాయంపేట పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.





# మహాలక్ష్మీగా.. వనదుర్గమ్మ

- **అట్టహాసంగా బోనాల వేడుక**

**పాపన్నపేట, అక్టోబర్ 15 (జనంసాక్షి):** ప్రసిద్ధ పుణ్యక్షేత్రం మెదక్ జిల్లా ఏడుపాయల వనదుర్గమ్మ ఆలయం. వనదుర్గా క్షేత్రంలో దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు వైభవంగా జరుగుతున్నాయి. 5వ రోజు గురువారం వనదుర్గమ్మను మహాలక్ష్మీ (స్కందమాత) రూపంలో, పెసర రంగు వస్త్రాలంకరణ,





వివిధ రకాల పుష్పాలతో సుందరంగా అలంకరించారు. అర్చకులు మాతకు విశేష పూజలు చేపట్టారు. దేవస్థాన సమీపంలోని గోకుల్ షెడ్‌లో ఉత్సవాలు అట్టహాసంగా జరుగుతున్నాయి. బోనాల వేడుక అట్టహాసంగా సాగింది. భక్తులు అధిక సంఖ్యలో తరలి వచ్చి అమ్మవారిని దర్శించుకున్నారు. ఆలయ ఈఓ వీరేశం,మెదక్ మాజీ ఎమ్మెల్యే పద్మా దేవేందర్ రెడ్డి, భారాస మండలాధ్యక్షుడు విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు ఉన్నారు.

# శ్రీ లలిత దేవిగా వాసవి మాత

**మల్దకల్, అక్టోబర్ 15(జనంసాక్షి):** మండల కేంద్రంలో వెలిసిన శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి దేవాలయంలో దసరా నవరాత్రుల ఉత్సవాలను పురస్కరించుకుని ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అమ్మవారిని రోజుకో అలంకారంలో పూజలు నిర్వహిస్తూ భక్తిని చాటుకున్నారు.నవరాత్రి ఉత్సవాలలో 5వ రోజు గురువారం లక్ష్మీ గణపతి హోమం చైతన్య నిర్వహించగా రవి ఆచారి, ప్రద్యుమ్నులు అమ్మవారి అలంకార సేవ కార్యక్రమాలను నిర్వహించారు.వాసవి మాతను శ్రీ లలితాదేవిగా అలంకరించి ప్రత్యేక పూజలు కుంకుమార్చనలు నిర్వహించారు.ఈ సందర్భంగా పూజలు నిర్వహించిన దాతలు సింగనేడు నరసింహయ్య అండ్ బ్రదర్స్ మల్దకల్, ఇల్లూరు సాయికుమార్, నరహరి సురేష్ అండ్ సన్స్, ఏపూరి నరసయ్య నిర్వహించగా వారికి శాలువాతో ఘనంగా సన్మానించారు.ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు మహిళా భక్తులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# రైతులను ఇబ్బంది పెడితే సహించం ఎమ్మెల్యే సంజీవరెడ్డి



కంగ్టి, అక్టోబరు 15 (జనంసాక్షి): డబ్బుల కోసం ఇష్టానుసారంగా ఎల్‌సీలు ఇస్తూ రైతులను ఇబ్బందులకు గురిచేస్తే సహించేది లేదని నారాయణఖేడ్ ఎమ్మెల్యే పట్లోళ్ల సంజీవరెడ్డి విద్యుత్ శాఖ అధికారులను హెచ్చరించారు.

గురువారం కంగ్టి మండల పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సర్వసభ్య సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే వివిధ శాఖల పనితీరుపై సమీక్షించారు. రైతులకు సేవలందించాల్సిన విద్యుత్ శాఖలో అక్రమాలకు తావుండకూడదని, బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సూచించారు.

సర్వసభ్య సమావేశానికి ట్రాన్స్‌కో ఏఈ ముందస్తు సమాచారం లేకుండా గైర్హాజరు కావడంపై ఎమ్మెల్యే ఆగ్రహం వ్యక్తం చేశారు. గైర్హాజరుపై నివేదిక తయారు చేసి జిల్లా కలెక్టర్‌కు పంపాలని ఎంపీడీవో దయాకరరావును ఆదేశించారు.

వర్షాభావ పరిస్థితుల నేపథ్యంలో నియోజకవర్గంలోని అన్ని మండలాలను కరువు మండలాలుగా ప్రకటించేలా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఎల్‌నినో ప్రభావంతో తాగునీటి సమస్యలు తలెత్తకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని అధికారులకు సూచించారు.

అంతకుముందు తడ్కల్ గ్రామంలో స్మార్ట్ కార్డులు పంపిణీ చేసి, సీసీ రోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు.

ఈ కార్యక్రమంలో స్పెషల్ ఆఫీసర్ వెంకటరెడ్డి, ఆత్మ కమిటీ చైర్మన్ వినోద్ పాటిల్, ఎమ్మార్వో గంగాభవాని, ఎంపీడీవో దయాకరరావు, సీడీసీ చైర్మన్ శాదుల్, పార్టీ అధ్యక్షుడు సర్దార్ రాథోడ్, సర్పంచ్ సుగుణ తదితరులు పాల్గొన్నారు.

## ఆవుల తరలింపు వాహనం పట్టివేత...






- దుర్గా భవాని సేవా సమితి
- అధ్యక్షులు కోటేశ్వరరావు

తూప్రాన్, అక్టోబర్ 15(జనంసాక్షి): తూప్రాన్ మున్సిపల్ పరిధిలోని తూప్రాన్ పట్టణంలో గురువారం తెల్లవారుజామున అక్రమంగా ఆవులను తరలిస్తున్న వాహనాన్ని దుర్గాభవాని సేవసమితి కార్యకర్తలు వాహనాన్ని ఆపి ఆవులను గుర్తించి పోలీస్ స్టేషన్‌కు తరలించారు.. గోవధ నిర్వహిస్తే కఠిన చర్యలు తప్పవని తూప్రాన్‌లో బస్టాండ్ సమీపంలో బీఫ్ దుకాణాలను మూసివేయాలని వారు డిమాండ్ చేశారు.

అనంతరం లిఖితపూర్వకంగా గోవధను నిషేధించాలని గోమాంసాన్ని అమ్మే వారిపై కఠినచర్య తీసుకోవాలని హిందువులు ఆరాధ్య దైవంగా పూజించే ఆవులను అక్రమంగా తరలించే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధ్యక్షులు కోటేశ్వరరావు, నిర్వాహకులు తాటి విట్టల్, సూర్య ప్రకాష్ గౌడ్, సతీష్ యాదవ్, ఆనంద్, శ్రవణ్ శ్రవణ్ డిమాండ్ చేశారు. భవిష్యత్తులో గోమాత జోలికొస్తే సహించేది లేదని ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఆందోళన చేపడుతామని వారు డిమాండ్ చేశారు. హిందువుల మనోభావాలు దెబ్బతీసే విధంగా గోవధ నిర్వహిస్తే గోవులను తరలించిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని వారు డిమాండ్ చేశారు.

## బీరంగూడలో వైభవంగా శరన్నవరాత్రి ఉత్సవాలు

### ప్రత్యేక పూజల్లో పాల్గొన్న మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్



అమీన్‌పూర్, అక్టోబర్ 15 (జనంసాక్షి): బీరంగూడ డివిజన్ పరిధిలోని రాఘవేంద్ర కాలనీ, వందనపురి కాలనీలలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు భక్తిశ్రద్ధలతో వైభవంగా కొనసాగుతున్నాయి. నాల్గవ రోజు వేడుకల్లో అమీన్‌పూర్ మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నందారం నరసింహ గౌడ్ పాల్గొని అమ్మవార్లను దర్శించుకుని ప్రత్యేక పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దసరా శరన్నవరాత్రులు చెడుపై మంచి సాధించిన విజయానికి ప్రతీకగా నిలుస్తాయని, మన సంస్కృతి సంప్రదాయాలకు నిదర్శనమని అన్నారు. అమ్మవారి ఆశీస్సులతో డివిజన్ ప్రజలు సుఖసంతోషాలు, ఆయురారోగ్యాలతో వర్ధిల్లాలని ఆకాంక్షించారు. కాలనీ వాసులు ఐకమత్యంతో ఉత్సవాలు నిర్వహించడం అభినందనీయమన్నారు. కార్యక్రమంలో కాలనీ అధ్యక్షుడు మల్లేష్, జనార్దన్ రెడ్డి, గోపి, శంకర్ రెడ్డి, లక్ష్మారెడ్డి, ఉత్సవ కమిటీ సభ్యులు, మహిళలు పాల్గొన్నారు.

## దొంతిలో అమ్మవారికి సామూహిక కుంకుమార్చన



శివ్వంపేట, అక్టోబర్ 15 (జనంసాక్షి): శివ్వంపేట మండలం దొంతి గ్రామంలో దుర్గా భవాని ఉత్సవ సమితి ఆధ్వర్యంలో శరన్నవరాత్రి ఉత్సవాలు ఘనంగా జరుగుతున్నాయి. గురువారం లలిత త్రిపుర సుందరి అవతారంలో అమ్మవారిని దర్శించుకున్న వందలాది మహిళలు సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. ఉత్సవాల్లో ప్రతిరోజూ భక్తులకు అన్నదానం చేస్తున్నారు. రానున్న రోజుల్లో సరస్వతీ పూజ, దీపారాధన, మహాలింగార్చన వంటి కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు పూజారి గోపాలకృష్ణ శర్మ, ఉపసర్పంచ్ బసగారి శ్రీనివాస్ తెలిపారు.

## అట్టహాసంగా.. కుంకుమార్చన...



పాపన్నపేట, అక్టోబర్ 15 (జనంసాక్షి): పాపన్నపేట నీలాగైనీ ప్రాంతంలో ఏర్పాటు చేసిన దుర్గమ్మ మండపం వద్ద దేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అట్టహాసంగా కొనసాగుతున్నాయి. ఇందులో భాగంగా 5 వ రోజు సామూహిక కుంకుమార్చన నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు చేపట్టారు.అర్చకులు విశ్వనాథం శర్మ,యువసేన యూత్ సభ్యులు,తదితరులు ఉన్నారు.

## సద్దుల బతుకమ్మకు ముస్తాబైన ఆకునూరు

- ఆకునూరు సర్పంచ్ కొమ్ము రవి



చేర్యాల, అక్టోబర్ 15 (జనంసాక్షి): సద్దుల బతుకమ్మ పండుగను పురస్కరించుకుని ఆకునూరు మేజర్ గ్రామ పంచాయతీలో ఏర్పాట్లు ముమ్మరంగా సాగుతున్నాయి. గ్రామ సర్పంచ్ కొమ్ము రవి ఆధ్వర్యంలో గురువారం ఎల్లమ్మ, పోల్కమ్మ చెరువులతో పాటు బతుకమ్మ ఆడే ప్రధాన కూడళ్లలో జేసీబీ సహాయంతో పిచ్చి మొక్కలను తొలగించారు. వీధిలైట్లు ఏర్పాటు చేసి మహిళలకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చర్యలు తీసుకున్నారు. కార్యక్రమంలో వార్డు సభ్యుడు జూపల్లి కార్తీక్ రెడ్డి, జీవ వైవిధ్య యజమాన్య కమిటీ సభ్యుడు అంది అశోక్, గ్రామస్తులు బోదపట్ల మనోజ్, కర్రె నర్సిరెడ్డి, శిగుళ్ల నాగ రాజు తదితరులు పాల్గొన్నారు.

## తిమ్మాయిపల్లిలో ముగిసిన వీరబ్రహ్మేంద్ర స్వామి నాటక ప్రదర్శన

**కన్నులపండువగా రెండవ భాగ పౌరాణిక నాటకం**
**విశేషంగా ఆకట్టుకున్న గ్రామ నటుల అభినయం**



నంగునూరు అక్టోబర్ 15 (జనంసాక్షి): నంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామంలో గత రెండు రోజులుగా గ్రామస్తులు నాట్యమండలిగా ఏర్పడి ప్రదర్శించిన శ్రీ పోతులూరి వీరబ్రహ్మేంద్ర స్వామి జీవిత చరిత్ర పౌరాణిక నాటకం గురువారం రాత్రి రెండవ భాగంతో ఘనంగా ముగిసింది. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ చేర్యాల రాజు, వీరబ్రహ్మంగారి నాట్యమండలి కమిటీ సభ్యులు మాట్లాడుతూ… భక్తిభావాన్ని పెంపొందించేందుకు గ్రామస్థులే నటులుగా మారి రెండు రోజుల పాటు ప్రదర్శించిన ఈ నాటకానికి విశేష స్పందన లభించిందని తెలిపారు. నటుల అద్భుతమైన అభినయం ప్రేక్షకులను ఎంతగానో ఆకట్టుకుందని, నాటకాన్ని విజయవంతం చేసిన గ్రామస్తులందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ ప్రదర్శనను గ్రామానికి చెందిన భక్తులు, ప్రజలు పెద్ద ఎత్తున హాజరై తిలకించారు.

## చేయూత పింఛన్ల దరఖాస్తులను పరిశీలించిన జెడ్పి సీఈవో



రాయికోడు, అక్టోబర్ 15 (జనంసాక్షి): మండల పరిధిలోని కర్చల్, హస్నాబాద్, కోడూర్, నల్లంపల్లి, హులిగెర తదితర గ్రామాలను గురువారం జెడ్పి,సిఈఓ కే జానకి రెడ్డి ఎంపీడీవో ఈమె షరీఫ్ పలువురు అధికారులతో కలిసి పరిశీలించారు. ఆయా గ్రామాలలోని చేయూత పెన్షన్ల లబ్ధిదారుల ఇంటి వద్దకు వెళ్లి వారికి సంబంధించిన ధ్రువపత్రాలను పరిశీలించారు. ఈ సందర్భంగా సిఈఓ జానకి రెడ్డి మాట్లాడుతూ అనర్హుల పేర్లను చేయూత పింఛన్ల మంజూరు జాబితాలో నమోదు చేసినట్లయితే అట్టి అధికారులు, పంచాయతీ రాజ్ సిబ్బందిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎంపీ ఓ సంతోష్ కుమార్, సర్పంచులు, ఊర్మిళ శ్రీనివాస్ రెడ్డి, నరేష్, నర్సింలు, పలువురు పంచాయతీ కార్యదర్శులు, లబ్ధిదారులు, తదితరులు పాల్గొన్నారు.

## శంషుద్దీన్‌పూర్ గ్రామ అభివృద్ధికి కృషి

- సర్పంచ్ ఎర్రోళ్ల నరేష్
- పంచాయతీ నిధులతో సిసి రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభం



రాయికోడు, అక్టోబర్ 15(జనంసాక్షి): శంషుద్దీన్పూర్ గ్రామ అభివృద్ధికి తమ వంతు కృషి చేస్తామని గ్రామ సర్పంచ్ ఎర్రోళ్ల నరేష్ స్పష్టం చేశారు. గురువారం గ్రామ పంచాయతీ సొంత నిధులతో గ్రామంలోని బొంగుండేశ్వర కట్ట నుండి గ్రామపంచాయతీ కార్యాలయం వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులు పంచాయతీ కార్యదర్శి ఉప సర్పంచ్ తో కలిసి టెంకాయ కొట్టి ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ గ్రామ పెద్దలు, ప్రజలందరి సహకారంతో గ్రామ అభివృద్ధికి కృషి చేయనున్నట్లు చెప్పారు. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ టోపోల మానెమ్మ, నాయకులు పెద్దోళ్ల చౌదరప్ప, పెద్దోళ్ల నారాయణ, నాగోల మల్లయ్య, టోపోల రాములు, శీనంగల రాజు, రాసగొని నర్సింలు,టోపాల గోపాల్, పలువురు గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేసిన ఉద్యమకారులు



చేర్యాల, అక్టోబర్ 15 (జనంసాక్షి): తెలంగాణ ఉద్యమకారులకు ఇచ్చిన హామీల అమలు కోసం ప్రభుత్వం వెబ్ సైట్ ఏర్పాటుకు ఆదేశాలు ఇవ్వడంతో చేర్యాలలో ఉద్యమకారులు హర్షం వ్యక్తం చేశారు. గురువారం మండల కేంద్రంలోని పాత బస్టాండ్ వద్ద తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. జీవో నంబర్ 679 జీవి (క్యాబినెట్), సీఎం ప్రజావాణి పోర్టల్, ఉద్యమకారుల వెబ్ సైట్ ఏర్పాటు చేసి దరఖాస్తులు స్వీకరించాలని ప్రభుత్వం ఆదేశించడంపై కాంగ్రెస్ ప్రభుత్వానికి, రాష్ట్ర మంత్రులకు, కేకే కమిటీకి కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ఫోరం మండల అధ్యక్షుడు అంబటి అంజయ్య, ఉపాధ్యక్షుడు మహమ్మద్ జహీరుద్దీన్, మున్సిపల్ కౌన్సిలర్ వెలుగల దుర్గయ్య, ఏఎంసీ డైరెక్టర్ పచ్చిమడ్ల వెంకటయ్య గౌడ్, కాంగ్రెస్ పట్టణ కార్యదర్శి తుమ్మలపల్లి సంతోష్, ఫోరం సహాయ కార్యదర్శి బండోజు భాస్కరచారి, 1969 ఉద్యమకారుడు అంబటి నరసయ్య, కందుకూరు సిద్ధిలింగం గుప్తా, అశోక్, ఉపేందర్ రావ్, పంతం రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ మంత్రి లక్ష్మారెడ్డి



ఉర్కొండ, అక్టోబర్ 15, (జనంసాక్షి): ఉర్కొండ మండలంలోని తిమ్మన్నపల్లి గ్రామానికి చెందిన బీఆర్ఎస్ కార్యకర్తల కుటుంబాలను మాజీ మంత్రి, జడ్చర్ల మాజీ ఎమ్మెల్యే డా.సి. లక్ష్మారెడ్డి బుధవారం పరామర్శించారు. గ్రామ బీఆర్ఎస్ అధ్యక్షుడు, వార్డు సభ్యుడు గోరింక చిరంజీవి తండ్రి గోరింక లక్ష్మయ్య ఇటీవల మృతి చెందగా, దశదిన కర్మకు హాజరై ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ధైర్యం చెప్పారు. అదే గ్రామానికి చెందిన భాషమోని శ్యామ్ వారం రోజుల క్రితం కరెంట్ షాక్‌తో మృతిచెందగా, ఆయన చిత్రపటానికి కూడా పూల మాల వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర, జిల్లా, మండల బీఆర్ఎస్ నాయకులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు, వివిధ గ్రామాల బీఆర్ఎస్ నాయకులు, యువజన, సోషల్ మీడియా కార్యకర్తలు పాల్గొన్నారు.

# దసరా వేడుకల ఏర్పాట్లను పరిశీలించిన జగ్గారెడ్డి

**అంబేడ్కర్ స్టేడియంలో ఏర్పాటు చేయనున్న 55 అడుగుల రావణాసురుడి బొమ్మ**





సంగారెడ్డి అక్టోబర్, 25 (జనంసాక్షి): స్టేడియం పరిసరాలు పరిశుభ్రంగా ఉంచాలని, దసరా వేడుకలకు వచ్చే ప్రజలకు ఎలాంటి అసౌకర్యాలు కలగకుండా చూడాలని నిర్వాహకులకు సూచన

సంగారెడ్డి పట్టణంలోని అంబేద్కర్ స్టేడియంలో దసరా ఉత్సవాల కోసం జరుగుతున్న ఏర్పాట్లను టీపీసీసీ వర్కింగ్ ప్రెసిడెంట్ జగ్గారెడ్డి గురువారం పరిశీలించారు. రావణ దహనం కోసం సిద్ధం చేస్తున్న 55 అడుగుల రావణాసురుడి బొమ్మతో పాటు బాణసంచా కాల్చేందుకు కేటాయించిన స్థలాన్ని పరిశీలించి నిర్వాహకులకు పలు సూచనలు చేశారు.

గత ముప్పై ఏళ్లుగా జగ్గారెడ్డి ఆధ్వర్యంలో అంబేడ్కర్ స్టేడియంలో ఏటా దసరా ఉత్సవాలను ఘనంగా నిర్వహిస్తున్నారు. భారీ రావణాసురుడి బొమ్మ దహనం, పెద్ద ఎత్తున బాణసంచా ప్రదర్శనతో పాటు ప్రముఖ కళాకారుల సాంస్కృతిక కార్యక్రమాలు ఈ వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలుస్తున్నాయి. ఈ ఏడాది కూడా ఉత్సవాలను ఘనంగా నిర్వహించేందుకు జగ్గారెడ్డి అన్ని ఏర్పాట్లు చేస్తున్నారు. ఏర్పాట్ల పరిశీలన సందర్భంగా స్టేడియంతో పాటు చుట్టుపక్కల పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని జగ్గారెడ్డి సూచించారు. ముళ్లకంపలను తొలగించి, చెత్తాచెదారం లేకుండా మైదానాన్ని శుభ్రం చేయాలని మున్సిపల్ సిబ్బందికి, ఉత్సవ నిర్వాహకులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ ప్రధాన కార్యదర్శి తోపాజీ అనంత్ కిషన్, భవాని యూత్ అసోసియేషన్ అధ్యక్షుడు బెస్త నగేష్, సభ్యులు, నాయకులు బొంగుల రవి, కూన సంతోష్, కిరణ్ గౌడ్ , శ్రీహరి తదితరులు పాల్గొన్నారు.

# భూ భారతి భూముల రీ-సర్వేపై గ్రామసభ నిర్వహణ

**వెంకటాపూర్ బి గ్రామంలో 495.36 గుంటల భూమికి సంబంధించిన డిజిటల్ సర్వే వివరాల వెల్లడి**



కౌడిపల్లి, అక్టోబర్ 15 (జనంసాక్షి): మెదక్ జిల్లా కౌడిపల్లి మండలం వెంకటాపూర్ బి గ్రామంలో భూ భారతి భూముల రీ-సర్వేపై గ్రామసభ నిర్వహించారు. గురువారం గ్రామంలో నిర్వహించిన ఈ గ్రామసభలో భూముల రీ-సర్వే ప్రక్రియ, డిజిటల్ సర్వే వివరాలు, భూ యజమానులకు సంబంధించిన అంశాలపై అధికారులు చర్చించారు.

ఈ సందర్భంగా జిల్లా సర్వే అధికారి కిషన్ మాట్లాడుతూ, గ్రామంలో 495.36 గుంటల భూమికి సంబంధించిన డిజిటల్ సర్వే వివరాలను వెల్లడించారు. భూముల సరిహద్దులు, విస్తీర్ణం, ఇతర భూ వివరాలను డిజిటల్ విధానంలో నమోదు చేయడం ద్వారా పారదర్శకత పెరుగుతుందని తెలిపారు. భూ యజమానులకు తమ భూములకు సంబంధించిన వివరాలపై స్పష్టత కల్పించేందుకు రీ-సర్వే ప్రక్రియ దోహదపడుతుందని పేర్కొన్నారు.

భూ భారతి కార్యక్రమంలో భాగంగా భూముల వివరాలను పరిశీలించి, రికార్డులను సక్రమంగా నమోదు చేయడంపై గ్రామసభలో వివరించినట్లు తెలిపారు. భూములకు సంబంధించిన సందేహాలు, సమస్యలు ఉంటే సంబంధిత అధికారుల దృష్టికి తీసుకురావాలని సూచించారు. భూ సర్వే ప్రక్రియలో గ్రామ ప్రజల భాగస్వామ్యం కీలకమని అధికారులు పేర్కొన్నారు.

ఈ గ్రామసభకు మెదక్ జిల్లా సర్వే అధికారి కిషన్, రెవెన్యూ డివిజనల్ అధికారి రామకృష్ణ, తహసీల్దార్ కృష్ణ, డిప్యూటీ తహసీల్దార్ జహీర్, ఎంపీవో రామారావు, కౌడిపల్లి మండల సర్వేయర్, నర్సాపూర్ డిప్యూటీ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ సర్వేయర్, గ్రామ సర్పంచ్ సర్పంచ్ దుర్గమ్మ సత్తయ్య, ఉపసర్పంచ్ సౌమ్య నాయక్, గ్రామపంచాయతీ కార్యదర్శి, గ్రామ ప్రజలు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్యానికి ఓటే ఆయుధం!

- 18 ఏండ్లు నిండిన..ప్రతిఒక్కరు ఓటు హక్కుకు దరఖాస్తు చేసుకోవాలి
- కాంగ్రెస్ పార్టీ, మండల అధ్యక్షుడు కేఎం నారాయణ పిలుపు



మహమ్మదాబాద్, అక్టోబర్15 (జనంసాక్షి): ప్రజాస్వామ్యంలో ఓటు హక్కు అత్యంత విలువైనదని 18 సంవత్సరాలు నిండిన ప్రతి యువతీ యువకుడు తప్పనిసరిగా ఓటరుగా నమోదు చేసుకోవాలని, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కేఎం నారాయణ పిలుపునిచ్చారు. ప్రజాస్వామ్య పరిరక్షణలో యువత భాగస్వామ్యం కీలకమని, అర్హులైన ప్రతిఒక్కరూ ఓటరు జాబితాలో తమ పేరును నమోదు చేసుకొని పౌర బాధ్యతను నెరవేర్చాలని సూచించారు.

గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. ఓటు హక్కుప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిన విలువైన హక్కు అని పేర్కొన్నారు. 18 ఏళ్ళు నిండిన యువతీ యువకులు నిర్లక్ష్యం చేయకుండా తమ గ్రామాల్లోని పంచాయతీ కార్యదర్శులను సంప్రదించి,ఓటరు నమోదు దరఖాస్తు పత్రాలను సమర్పించాలని కోరారు.అర్హులైన ప్రతి ఒక్కరి పేరు ఓటరు జాబితాలో ఉండేలా యువత చొరవ చూపాలని సూచించారు. ఓటుహక్కు కలిగి ఉండటం ప్రజాస్వామ్యంలో పౌరుల భాగస్వామ్యానికి తొలి అడుగు అని,యువత తమ హక్కులపై అవగాహన పెంచుకోవడంతోపాటు ఇతరులకు కూడా ఓటరు నమోదుపై చైతన్యం కల్పించాలని నారాయణ పేర్కొన్నారు. అర్హత ఉన్న ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకొని ప్రజాస్వామ్య వ్యవస్థను మరింత బలోపేతం చేయాలని ఆయన కోరారు.

# పేటలో అంబరాన్నంటిన జాగృతి బతుకమ్మ సంబరాలు

**భారీ సంఖ్యలో పాల్గొన్న మహిళలు - ఆటపాటలతో సందడిగా బతుకమ్మ వేడుకలు**



నారాయణపేట, అక్టోబర్ 15(జనంసాక్షి): నారాయణపేట జిల్లా కేంద్రంలోని భారం బావి వద్ద తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో నిర్వహించిన బతుకమ్మ సంబరాలు అంబరాన్నంటాయి. ఈ వేడుకల్లో మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మలను పేర్చి, ప్రత్యేక పూజలు నిర్వహించి, ఆటపాటలతో సందడి చేశారు.ఈ కార్యక్రమానికి నారాయణపేట మున్సిపల్ చైర్‌పర్సన్ కొండా శ్వేత సత్య యాదవ్, వైస్ చైర్‌పర్సన్ మంజుల రాఘవేందర్ రెడ్డి, తెలంగాణ జాగృతి మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు మాధవి, తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షుడు కృష్ణ, తెలంగాణ జాగృతి మహిళా జిల్లా అధ్యక్షురాలు సౌభాగ్య, మహిళా మండలి అధ్యక్షురాలు, తెలంగాణ రక్షణ సేన నారాయణపేట జిల్లా అధ్యక్షుడు గవినోళ్ల శ్రీనివాస్ తదితరులు హాజరయ్యారు.

ఈ సందర్భంగా మున్సిపల్ చైర్‌పర్సన్ కొండా శ్వేత సత్య యాదవ్ మాట్లాడుతూ, మహిళలు పెద్ద ఎత్తున పాల్గొని బతుకమ్మ సంబరాలను విజయవంతం చేయడం సంతోషంగా ఉందన్నారు. తెలంగాణ ఆడపడుచులందరికీ బతుకమ్మ పండుగ శుభాకాంక్షలు తెలిపారు.

మున్సిపల్ వైస్ చైర్‌పర్సన్ మంజుల రాఘవేందర్ రెడ్డి మాట్లాడుతూ, బతుకమ్మ మహిళలకు ఎంతో ప్రత్యేకమైన పండుగ అని, ప్రతి ఒక్కరూ సంతోషంగా, ఐకమత్యంతో పండుగను జరుపుకోవాలని ఆకాంక్షించారు. అందరికీ బతుకమ్మ, దసరా పండుగ శుభాకాంక్షలు తెలియజేశారు. తెలంగాణ జాగృతి మహిళా రాష్ట్ర అధ్యక్షురాలు మానుకోట సునీత మాట్లాడుతూ, కవితక్క నాయకత్వంలో తెలంగాణ జాగృతి తెలంగాణ ఉద్యమంలో భాగస్వామ్యమైందని, రాష్ట్రంలో పలు సామాజిక సమస్యలపై పోరాటాలు నిర్వహించిందని పేర్కొన్నారు. భవిష్యత్తులోనూ ప్రజా సమస్యల పరిష్కారం కోసం సంస్థ మరింత కృషి చేస్తుందని తెలిపారు. తెలంగాణ రక్షణ సేన నారాయణపేట జిల్లా అధ్యక్షుడు గవినోళ్ల శ్రీనివాస్ మాట్లాడుతూ, మహిళలందరికీ బతుకమ్మ, దసరా శుభాకాంక్షలు తెలిపారు. భవిష్యత్తులో తెలంగాణ జాగృతి ఆధ్వర్యంలో మరిన్ని కార్యక్రమాలు నిర్వహించి, జిల్లాలో మహిళలు ఎదుర్కొంటున్న సమస్యలపై ప్రత్యేక దృష్టి సారించి పోరాటాలు చేపట్టాలని సూచించారు. ఈ వేడుకల్లో మహిళలు సంప్రదాయ బద్ధంగా బతుకమ్మలను అలంకరించి, పూజలు నిర్వహించి, కోలాటాలు, ఆటపాటలతో ఉత్సాహంగా పాల్గొన్నారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలను ప్రతిబింబించేలా జరిగిన ఈ సంబరాలు పండుగ వాతావరణాన్ని నెలకొల్పాయి. ఈ కార్యక్రమంలో మహిళా అధ్యక్షురాలు సంధ్యా రాణి. తెలంగాణ జాగృతి జిల్లా అధ్యక్షులు కమ్మరి కృష్ణతెలంగాణ జాగృతి జిల్లా నాయకులు, మహిళా నాయకులు, కార్యకర్తలు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

## తిమ్మాయిపల్లిలో ఘనంగా వెయ్యి దీపాల అలంకరణ



నంగునూరు, అక్టోబర్ 15(జనంసాక్షి): సిద్దిపేట జిల్లా నంగునూరు మండలం తిమ్మాయిపల్లి గ్రామంలో రాక్ స్టార్ యూత్, మరియు రెడ్డి సంఘం ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న శ్రీ దేవీ శరన్నవరాత్రులు అత్యంత భక్తిశ్రద్ధలతో,వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాల్లో భాగంగా గురువారం అమ్మవారు భక్తులకు శ్రీ లలిత త్రిపుర సుందరి దేవి అలంకారంలో దర్శనమిచ్చి భక్తుల పూజలందుకున్నారు. ఈ పవిత్ర సందర్భాన్ని పురస్కరించుకుని గురువారం సాయంత్రం గ్రామంలోని కాలనీ మహిళలు ప్రత్యేక ఆధ్యాత్మిక కార్యక్రమాన్ని నిర్వహించారు. అమ్మవారి ఆశీస్సుల కోసం అమ్మవారి మండపం సమీపంలో వెయ్యి దీపాల అలంకరణ కార్యక్రమాన్ని అత్యంత ఘనంగా చేపట్టారు. మహిళలు భక్తితో వెలిగించిన వేలాది దీపాల కాంతులతో ఆలయ పరిసరాలు మరియు కాలనీ మార్గాలు దేదీప్యమానంగా వెలిగిపోయాయి. ఈ కార్యక్రమంలో రాక్ స్టార్ యూత్ సభ్యులు, రెడ్డి సంఘం సభ్యులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని అమ్మవారికి ప్రత్యేక పూజలు, నిర్వహించారు.

## రాజరాజేశ్వరి దేవికి విశేష పూజలు



వడ్డేపల్లి, అక్టోబర్ 15 (జనంసాక్షి): వడ్డేపల్లి దేవి శరన్నవరాత్రుల్లో భాగంగా గురువారం రాజరాజేశ్వరి దేవిగా దర్శనమిచ్చిన అమ్మవారికి భక్తులు విశేష పూజలు నిర్వహించారు శాంతినగర్ లోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయంలో ఉదయం నుండి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. మహిళలు పెద్ద ఎత్తున అభిషేకాలు, హోమాలు, కుంకుమార్చన చేసి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. సాయంత్రం మహా మంగళహారతి, పల్లకి సేవ అనంతరం ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం, అల్పాహారం వితరణ సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు.

# రామాయంపేటలో దివ్యాంగులకు సహాయక పరికరాల శిబిరం

## కేంద్ర ప్రభుత్వ పథకాల ద్వారా దివ్యాంగులకు అండగా నిలవడం అభినందనీయం - ఎంపీ రఘునందన్ రావు



**రామాయంపేట, అక్టోబర్ 15 (జనంసాక్షి):** రామాయంపేటలో ప్రధానమంత్రి శ్రీ నరేంద్ర మోదీ గారి జన్మదినాన్ని పురస్కరించుకుని కేంద్ర ప్రభుత్వ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న =ప్ మరియు ూాణ×ూ పథకాల కింద దివ్యాంగులకు సహాయక పరికరాల పంపిణీకి సంబంధించిన సామాజిక అధికార శిబిరం నిర్వహించబడింది.

ఈ కార్యక్రమంలో భాగంగా 76వ సామాజిక అధికార శిబిరంలో ూూ×వీజూ సంస్థ ద్వారా దివ్యాంగులకు అవసరమైన సహాయక పరికరాలను అందించేందుకు ఏర్పాట్లు చేపట్టారు. దివ్యాంగులు ఆత్మవిశ్వాసంతో జీవించేందుకు, స్వావలంబన సాధించేందుకు కేంద్ర ప్రభుత్వం అమలు చేస్తున్న ఈ పథకాలు ఎంతో ఉపయోగకరంగా నిలుస్తున్నాయని బీజేపీ నాయకులు పేర్కొన్నారు. దివ్యాంగుల సంక్షేమం, వారి జీవన ప్రమాణాల మెరుగుదల కోసం కేంద్ర ప్రభుత్వం చేస్తున్న కృషి అభినందనీయమని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు అందేలా కృషి చేయాలని నాయకులు పిలుపునిచ్చారు.



**ఈ కార్యక్రమంలో పాల్గొన్నవారు: డి డబ్ల్యు ఓ హేమ భార్గవి** భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కౌన్సిల్ సభ్యులు రాగి రాములు, మెదక్ జిల్లా అధ్యక్షులు మల్లేష్ గౌడ్, సిద్దిపేట జిల్లా అధ్యక్షులు బైరి శంకర్, జిల్లా ప్రధాన కార్యదర్శి చిమ్మనమైన శ్రీనివాస్, బీజేపీ మాజీ అధ్యక్షులు గడ్డం శ్రీనివాస్, దిశా కమిటీ మెంబర్, ఎమ్మెల్యే పట్టణ అధ్యక్షులు అవినాష్ రెడ్డి, అక్కన్నపేట సర్పంచ్ బక్కయ్య, దంతేపల్లి యాదగిరి, దంతేపల్లి బాలరాజ్, లక్ష్మాపురం సర్పంచ్ నవీన్, రాంపూర్ సర్పంచ్ ప్రవీణ్, నిజాంపేట సర్పంచ్ నరేందర్, కౌన్సిలర్ శంకర్ గౌడ్, పబ్బ సత్యం, కన్నయ్య, నిజాంపేట మండల అధ్యక్షుడు సిద్ధా రామ్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## మూడో వార్డులో
# డ్రైనేజీ సీసీ రోడ్డు పనులు ప్రారంభోత్సవం





**రామాయంపేట, అక్టోబర్ 15 (జనంసాక్షి):** రామాయంపేట మున్సిపాలిటీ పరిధిలోని మూడో వార్డులో మెదక్ ఎమ్మెల్యే మైనంపల్లి రోహిత్ రావు ఆదేశాల మేరకు డ్రైనేజీ సీసీ రోడ్డు నిర్మాణం పనులను మున్సిపల్ చైర్ పర్సన్ గజవాడ లావణ్య నాగరాజు ప్రభుత్వ ఆసుపత్రి నుంచి వెంకటేశ్వర కాలనీ వరకు చేపట్టనున్న ఈ పనులను కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు. ఈ వార్డులో మౌలిక సదుపాయాల అభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ ప్రజలకు అవసరమైన డ్రైనేజీ రహదారి సౌకర్యాలను మెరుగుపరిచేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు గూగులోతు రవి పుట్టి సందీప్ దేవుని రంజిత్ దాకి శ్యామల స్వామి కోఆప్షన్ సభ్యురాలు చింతల రాధాభవాని యాదగిరి పట్టణ అధ్యక్షురాలు చింతల స్వప్న స్వామి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఎనిశెట్టి అశోక్ సుంకోజు దామోదర్ తొంటవాలి యాదగిరి యూత్ కాంగ్రెస్ నాయకులు విరాట్ సుధీర్ గణేష్ కాలనీ వాసులు పాల్గొన్నారు.

## "నీ తాళిబొట్టే నా ప్రాణం"
# లఘు చిత్ర పోస్టర్ ఆవిష్కరణ



**చేర్యాల, అక్టోబర్ 15 (జనంసాక్షి):** 'నీ తాళిబొట్టే నా ప్రాణం' లఘు చిత్ర పోస్టర్‌ను ప్రముఖ సినీ నటుడు బ్రహ్మాజీ, ప్రముఖ దర్శకుడు వేమగంటి ఆవిష్కరించారు. చేర్యాల మండలం కడవేర్గు గ్రామానికి చెందిన గర్నపల్లి నరేష్ దర్శకత్వంలో తెరకెక్కిన ఈ చిత్రం త్వరలో యూట్యూబ్ లో విడుదల కానుంది. కుటుంబ నేపథ్యంలో సాగే ఈ కథ అందరినీ ఆకట్టుకుంటుందని, ప్రతి ఒక్కరూ చూసి విజయవంతం చేయాలని వారు కోరారు. కార్యక్రమంలో చిత్ర దర్శక, నిర్మాత, నటుడు గర్నపల్లి నరేష్, ప్రముఖ యూట్యూబర్, నటుడు జంగని మల్లేశం తదితరులు పాల్గొన్నారు.

# కిశోర బాలికల ఆరోగ్యంపై ప్రత్యేక అవగాహన







**మక్తల్, అక్టోబర్ 15 (జనంసాక్షి):** మక్తల్ మండల మహిళా సమైక్య ఆధ్వర్యంలో స్నేహ సంఘాల ప్రత్యేక సమావేశం గురువారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కిశోర బాలికల ఆరోగ్యం, పౌష్టికాహారంపై ప్రత్యేక అవగాహన కల్పించడంతో పాటు, స్వచ్ఛత, జల సంరక్షణపై ప్రతిజ్ఞలు చేయించారు. ఈ కార్యక్రమానికి డాక్టర్ సంతోష ముఖ్య అతిథిగా పాల్గొని, కిశోర బాలికలకు రక్తహీనత నివారణ మార్గాలు, పౌష్టికాహారం తీసుకోవాల్సిన ప్రాముఖ్యత, సాధారణ ఆరోగ్య సమస్యలపై తగిన సలహాలు, సూచనలు అందించారు. డి.ఆర్.డి.ఓ. వెంకట రాములు ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థినులు, మహిళలతో జల ప్రతిజ్ఞ స్వచ్ఛభారత్ ప్రతిజ్ఞ చేయించారు. నీటిని వృథా చేయకుండా పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని పిలుపునిచ్చారు. అనంతరం బతుకమ్మ వేడుకలను ఉత్సాహంగా జరుపుకున్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా మంత్రి సతీమణి వాకిటి లలితమ్మ హాజరారయ్యారు. ఈ సందర్భంగా కిశోర బాలికలందరూ కలిసి పూలతో బతుకమ్మలను తీర్చిదిద్ది, బతుకమ్మ పాటలతో ప్రాంగణాన్ని సందడి చేశారు. మహిళలు, బాలికల సాంస్కృతిక ప్రతిభ వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచింది. ఈ కార్యక్రమంలో మండల మహిళా సమైక్య అధ్యక్షురాళ్లు సుధా, పద్మమ్మ, ఏపీఎం నరేష్, సీసీలు అంజప్ప, జ్యోతి, సురేఖ, రఘు నందన్, అన్ని గ్రామాల మహిళా వీవోఏలు, కిశోర బాలికలు పాల్గొన్నారు.

## నోబుల్ యూత్ అసోసియేషన్
# ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

- అబ్దుల్ కలాం జయంతి సందర్భంగా రక్తదాన శిబిరం
- 33 మంది రక్తదానం.. మానవతా సేవలో యువత ముందడుగు




**రేగోడ్, అక్టోబర్15 (జనంసాక్షి):** భారత మాజీ రాష్ట్రపతి, భారతరత్న డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని పురస్కరించుకొని నోబుల్ యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రక్తదాన శిబిరంలో 33 మంది స్వచ్ఛందంగా రక్తదానం చేశారు. ఈ సందర్భంగా నిర్వాహకులు మాట్లాడుతూ రక్తదానం మరొకరి ప్రాణదానంతో సమానమని, యువత సామాజిక సేవలో ముందుండాలని పిలుపునిచ్చారు. రక్తదానం చేసిన 33 మంది రక్తదాతలకు, కార్యక్రమానికి హాజరైన ప్రజాప్రతినిధులకు, రాజకీయ నాయకులకు, యువతకు, అలాగే కార్యక్రమానికి విశేష ప్రచారం కల్పించిన ప్రెస్ సభ్యులకు నోబుల్ యూత్ అసోసియేషన్ తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు యువకులు తదితరులు పాల్గొన్నారు.

## ఉస్మానియా సైక్లింగ్ అకాడమీకి
# మక్తల్ యువకుడు అర్జున్ కుమార్ ఎంపిక



**మక్తల్, అక్టోబర్ 15 (జనంసాక్షి):** పేదరికం ప్రతిభకు అడ్డుకాదని మక్తల్ పట్టణానికి చెందిన కురువ అర్జున్ కుమార్ నిరూపించారు. యాదవ్ నగర్ గేరికి చెందిన కూలీలు ఆశప్ప (బుడ్డప్ప), వీరమ్మల ఏకైక కుమారుడైన అర్జున్... గత సెప్టెంబర్ 20న ఉస్మానియా యూనివర్సిటీ వెల్లోడ్రమ్ సైక్లింగ్ అకాడమీలో జరిగిన ఎంపికల్లో ప్రతిభ చాటి అకాడమీకి ఎంపికయ్యారు. కోచ్ విజయ భాస్కర్ రెడ్డి పర్యవేక్షణలో జరిగిన ఈ ఎంపికల వివరాలను జిల్లా సైక్లింగ్ ప్రధాన కార్యదర్శి బి. గోపాలం అక్టోబర్ 15న తెలిపారు. ఈ నెల 23న అర్జున్ అకాడమీలో ప్రవేశం పొందనున్నారు. విశ్రాంత పీఈటీ బి.గోపాలం ఆర్థిక సహకారం, ప్రోత్సాహంతోనే తన కుమారుడు ఈ స్థాయికి చేరుకున్నాడని తండ్రి ఆశప్ప కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా అర్జున్‌ను జిల్లా సైక్లింగ్ అసోసియేషన్ ప్రధాన కార్యదర్శి బి.గోపాలం, చైర్మన్ డాక్టర్ మణికంఠ గౌడ్ ఘనంగా సన్మానించి అభినందించారు.

## మాజీ రాష్ట్రపతి డాక్టర్
# ఏపీజే అబ్దుల్ కలాం జయంతి



**కొత్తపల్లి అక్టోబర్ 15 (జనంసాక్షి):** కొత్తపల్లి మండలంలోని దుప్పడు గట్టు గ్రామంలో భారత మాజీ రాష్ట్రపతి, ప్రముఖ శాస్త్రవేత్త డాక్టర్ ఏపీజే అబ్దుల్ కలాం జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. దేశాభివృద్ధికి, శాస్త్ర సాంకేతిక రంగానికి డాక్టర్ అబ్దుల్ కలాం చేసిన సేవలను ఈ సందర్భంగా స్మరించుకున్నారు.

సాధారణ కుటుంబంలో జన్మించి, తన కృషి, పట్టుదల, అంకితభావంతో దేశ అత్యున్నత పదవిని అధిరోహించిన మహనీయుడు కలాం అని కొనియాడారు. యువతలో శాస్త్రీయ ఆలోచనలు, క్రమశిక్షణ, దేశభక్తిని పెంపొందించేందుకు ఆయన చేసిన కృషి చిరస్మరణీయమని పేర్కొన్నారు.

దుప్పడుగట్టు సర్పంచ్ వెంకటయ్య కాంగ్రెస్ యూత్ నాయకుడు నరేష్ మైనార్టీ నాయకులు లాలుబయ్ యువకులు పాల్గొన్నారు విద్యార్థులు ఉన్నంత లక్ష్యాలను నిర్దేశించుకుని కష్టపడి చదివి దేశానికి సేవ చేయాలని కలం చూపిన మార్గంలో నడవాలని పిలుపునిచ్చారు ఆయన ఆశయాలను ప్రతి ఒక్కరూ ఆచరణలో పెట్టాలని దేశ అభివృద్ధిలో భాగస్వాములై కావాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు.

## లలిత త్రిపుర సుందరిగా బంగారు మైసమ్మ



**జడ్చర్ల, అక్టోబర్ 15 (జనంసాక్షి):** జడ్చర్ల మున్సిపాలిటీ పరిధిలోని కావేరమ్మపేటలో ఐబి బంగ్లా సమీపంలో 44వ జాతీయ రహదారి పక్కన ఉన్న శ్రీ బంగారు మైసమ్మ తల్లి దేవాలయంలో శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాలు అత్యంత భక్తిశ్రద్ధలతో కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా 5వ రోజు గురువారం అమ్మవారు శ్రీ లలిత త్రిపుర సుందరి దేవి అలంకరణలో భక్తులకు దివ్య దర్శనమిచ్చారు. పవిత్ర సందర్భాన్ని పురస్కరించుకుని ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలను ఘనంగా నిర్వహించారు. భక్తులు అమ్మవారికి భక్తిశ్రద్ధలతో పంచామృతాభిషేకం, కుంకుమార్చన, అష్టోత్తర శతనామావళి పూజలు, అమ్మవారికి నైవేద్యం సమర్పించి తమ మొక్కులు చెల్లించుకున్నారు. కార్యక్రమంలో గోనెల నరేందర్ మహేశ్వరి, విజయ్ కుమార్ గౌతమీ ప్రియాంక, గిరమోని రామకృష్ణ రమాదేవి, గోనెల నరేష్ రాఘవేణి దంపతులు, మహిళా భక్తులు, భక్తులు హాజరై అమ్మవారి తీర్థ ప్రసాదాలు స్వీకరించారు.

# తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

- ఆటపాటలతో హోరెత్తిన సంగారెడ్డి కలెక్టరేట్
- గౌరీమాతకు పూజలు నిర్వహించిన మహిళా ఉద్యోగులు

**సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ 15 (జనంసాక్షి):** తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ సంబురాలను సంగారెడ్డి కలెక్టరేట్ ప్రాంగణంలో గురువారం ఘనంగా నిర్వహించారు. వ్యవసాయ, ఉద్యానవన, వైద్య ఆరోగ్య శాఖల ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకలతో కలెక్టరేట్ ప్రాంగణం పండుగ శోభను సంతరించుకుంది. మహిళా ఉద్యోగులు రంగురంగుల పూలతో పేర్చిన బతుకమ్మలను తీసుకొచ్చి, సంప్రదాయ ఆటపాటలతో సందడి చేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డాక్టర్ లలితాదేవి, ఉద్యానవన శాఖ అధికారి పి. సోమేశ్వర్‌రావు, టీజీవో జిల్లా అధ్యక్షుడు డాక్టర్



వైద్యనాథ్ గౌరీమాతకు, బతుకమ్మలకు పూజలు నిర్వహించారు.

ఈ సందర్భంగా కలెక్టర్ ప్రతీక్ జైన్ మాట్లాడుతూ మహిళలను శక్తి స్వరూపిణులుగా గౌరవించే గొప్ప సంస్కృతి తెలంగాణ సొంతమని పేర్కొన్నారు. పూలను దైవాలుగా కొలుస్తూ ప్రకృతిని ఆరాధించే బతుకమ్మ పండుగ తెలంగాణ మహిళల ఆత్మీయతకు, ప్రకృతిపై ప్రేమకు, సంస్కృతి సంప్రదాయాలకు ప్రతీకగా నిలుస్తుందని అన్నారు.

అనంతరం మహిళా ఉద్యోగులు బతుకమ్మల చుట్టూ



సంప్రదాయబద్ధంగా ఆడిపాడుతూ పండుగ సంబురాలను జరుపుకున్నారు. భక్తిశ్రద్ధలతో పూజల్లో పాల్గొని వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. కలెక్టరేట్‌లో ఏటా బతుకమ్మ వేడుకలను ఘనంగా నిర్వహించడం ఆనవాయితీగా వస్తోందని అధికారులు తెలిపారు.

ఈ కార్యక్రమంలో వ్యవసాయ, ఉద్యానవన, వైద్య ఆరోగ్య శాఖల అధికారులు, మహిళా ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యులు, కలెక్టరేట్ సమీప కాలనీల ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# భారత్ మాల రహదారిపై ప్రమాదం దురదృష్టకరం

- ప్రమాద ఘటనలో మృతుల కుటుంబాలకు సహకారం
- ఇందువాసి గ్రామంలో అధికారుల విచారణ
- జిల్లా కలెక్టర్ రిజ్వాన్ భాషా షేక్..



**గద్వాల నడిగడ్డ, ఆగస్టు 15 (జనంసాక్షి);** కర్ణాటకలోని యద్గిరి సమీపంలో భారత్ మాల రహదారిపై ఈనెల 10న జరిగిన ప్రమాద ఘటన దురదృష్టకరమని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. గట్టు మండలం ఇందువాసి గ్రామానికి చెందిన పలువురు కూలీలు బతుకు తెరువు నిమిత్తం ఈనెల 10న ట్రాక్టర్ పై కర్ణాటక రాష్ట్రానికి తరలి వెళ్తుండగా భారత్ మాల రహదారిపై వీరి వాహనాన్ని టిప్పర్ ఢీకొన్న ఘటనలో ఇద్దరు వ్యక్తులు మృతిచెందగా, పలువురు గాయపడ్డ నేపథ్యంలో గురువారం పలువురు జిల్లా అధికారులు ఇందువాసి గ్రామంలో విచారణ చేపట్టినట్లు కలెక్టర్ తెలిపారు. డిడబ్ల్యూఓ సునంద, జిల్లా మైనారిటీ అభివృద్ధి శాఖ అధికారి అక్బర్ బాషా, పౌర సరఫరాల శాఖ మేనేజర్ విమల, గట్టు తహసిల్దార్ విజయ్ కుమార్, మెడికల్ అధికారి రమేష్ బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, కుటుంబ పరిస్థితి పై విచారణ జరిపారన్నారు. ప్రమాద ఘటనలో మృతి చెందిన ఏసేపు, నాగన్న కుటుంబాలకు నేషనల్ ఫ్యామిలీ బెనిఫిట్ స్కీమ్ ద్వారా ఆర్థిక సహకారం అందించడమే కాక వితంతు పెన్షన్లను మంజూరు చేసేందుకు కృషి చేస్తామన్నారు. ముఖ్యమంత్రి రిలీఫ్ ఫండ్ కోసం ప్రతిపాదనలు పంపించి ప్రభుత్వం నుంచి సహకారం అందేలా చూస్తామన్నారు. ఆయా కుటుంబ సభ్యుల పిల్లలకు ప్రభుత్వ రెసిడెన్షియల్ విద్యాలయాల్లో చేర్పించి అన్నివిధాల సహకరిస్తామన్నారు. రాయచూరులోని ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వారి పరిస్థితి తెలుసుకొని, వారికి మెరుగైన వైద్య చికిత్స అందించేందుకు చర్యలు చేపట్టామన్నారు. బాధిత కుటుంబాలకు ప్రభుత్వ సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో వర్తింపజేసేందుకు తగుచర్యలు తీసుకుంటామన్నారు. మరణించిన వారి కుటుంబ సభ్యులకు ఫ్యామిలీ మెంబర్స్, కుల, ఆదాయ, తదితర అవసరమైన సర్టిఫికెట్లను సంబంధిత రెవెన్యూ అధికారులు త్వరితగతిన మంజూరు చేసేలా ఆదేశాలు జారీ చేశామన్నారు. ప్రమాద ఘటన పూర్తి నివేదికను ప్రభుత్వానికి పంపించి, బాధితులకు ప్రభుత్వం తరపున ఆదుకునేందుకు భరోసా ఇస్తున్నట్లు ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ పేర్కొన్నారు.

# పంటలకు మద్దతు ధర కల్పించి, కొనుగోళ్లు ప్రారంభించాలి

**జడ్చర్ల, అక్టోబర్ 15 (జనంసాక్షి):** మార్కెట్లకు తెచ్చిన పంటలను ప్రభుత్వం సకాలంలో కొనుగోలు చేయకపోవడంతో రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని, కొనుగోళ్లను వెంటనే చేపట్టి మద్దతు ధర కల్పించాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర కోశాధికారి మూడ్ శోభన్ డిమాండ్ చేశారు. గురువారం బాదేపల్లి మార్కెట్‌ను రైతు సంఘం బృందం పరిశీలించి, కార్యదర్శి అహ్మద్‌కు వినతిపత్రం అందజేసింది. శోభన్ మాట్లాడుతూ సీసీఐ, మార్కెట్ ఫెడ్ కొనుగోలు కేంద్రాలను వెంటనే తెరిచి, ప్రైవేటు వ్యాపారుల దోపిడీని అరికట్టాలన్నారు. తూకం, రవాణా, నిల్వ సౌకర్యాలు మెరుగుపరిచి, అమ్ముకున్న పంటలకు వెంటనే నగదు చెల్లించాలని కోరారు.




కార్యక్రమంలో నాయకులు లక్ష్మయ్య, ఏ. రాములు, పి. జగన్, దిప్లా నాయక్, రాములు, సాయిలు, యాదయ్య, శ్యాంసుందర్, గగారిన్, రైతులు మల్లేష్, పద్మమ్మ, అంధ్యా నాయక్, నర్సింలు పాల్గొన్నారు.

# బీర లింగేశ్వర టెంపుల్‌లో ఘనంగా నిర్వహించిన బతుకమ్మ వేడుకలు

**మాగనూర్, (జనంసాక్షి):** మాగనూరు మండలం నేరడగం గ్రామంలో శ్రీ బీర లింగేశ్వర టెంపుల్ ఆవరణలో ఘనంగా నిర్వహించిన బతుకమ్మ వేడుకల్లో ఆ వాడ ఆడపడుచులు అందరూ కలిసి బతుకమ్మ ఆడిపాడారు. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు ప్రతీకగా నిలిచే బతుకమ్మ పండుగను మహిళలు



ఉత్సాహంగా జరుపుకున్నారు.



రంగురంగుల పూలతో అలంకరించిన బతు కమ్మల చుట్టూ మహిళలు పాటలు పాడుతూ, నృత్యాలు చేస్తూ వేడుకలను సందడిగా నిర్వ



హించారు. తెలంగాణ ఆడపడుచుల ఐక్యతకు, పూల పండుగ వైభవానికి బతుకమ్మ వేడుకలు నిదర్శనమని అన్నారు. మహిళా సమాఖ్య సభ్యులు, స్థానిక మహిళలు పెద్ద సంఖ్యలో ఈ వేడుకల్లో పాల్గొన్నారు.

# లలితా దేవి అలంకరణలో వాసవి మాత దర్శనం



- ప్రత్యేక పూజలు పాల్గొన్న ఎస్పీ దంపతులు

**నాగర్‌కర్నూల్, అక్టోబర్ 15 (జనంసాక్షి):** నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని వాసవి కన్యకా పరమేశ్వరి ఆలయ ఆవరణలో నిర్వహిస్తున్న దేవి శరన్నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గురువారం నాడు వాసవి కన్యకా పరమేశ్వరి మూలవిరాట్ కు శ్రీ లలితా దేవి అలంకరణ చేపట్టారు. ప్రాత:కాల పూజలలో భాగంగా దంపతీయుక్తంగా ఉత్సవమూర్తికి విశేష అభిషేకాలను నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ డాక్టర్ సంగ్రామ్ సింగ్ జి పాటిల్ దంపతులు పూజా కార్యక్రమాలకు హాజరయ్యారు. వారిని ఆలయ అధ్యక్షులు మిడిదొడ్డి అంజయ్య, ఆర్యవైశ్య పట్టణ అధ్యక్షులు బిల్లకంటి హరిబాబుతో పాటు ఆర్యవైశ్య నాయకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికి ప్రత్యేక పూజలు అనంతరం దంపతులను సన్మానించారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ, పండగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకుంటూ సుఖసంతోషాలతో జీవించాలని కోరారు.



అనంతరం గోమాతకు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జరిగిన పూజా కార్యక్రమంలో విశేషంగా భక్తులు పాల్గొనగా ఆలయ అర్చకులు జోషి పాండురంగ శర్మ ఉత్సవ విగ్రహాలకు గణపతి సుబ్రహ్మణ్యం దుర్గ సరస్వతి లక్ష్మీ హోమాలను పూర్ణాహుతి నిర్వహించి మహా నీరాజనం సమర్పించారు. సాయంకాల ప్రదోష పూజ అనంతరం ఉత్సవ విగ్రహాలకు హారతి పల్లకి సేవ డోలోత్సవం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆర్యవైశ్య పట్టణ సంఘాలు ఆర్యవైశ్య ప్రముఖులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్
## అడుపాల గోపాల్‌రెడ్డికి పబ్లిక్ క్లబ్ ప్రతినిధుల సన్మానం

**అచ్చంపేట రూరల్ అక్టోబర్ 15 (జనంసాక్షి):** అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా ఎన్నికైన అడుపాల గోపాల్‌రెడ్డి తన పదవీకాలంలో మార్కెట్‌ను మరింత అభివృద్ధి పథంలో నడిపించాలని, రైతులకు మెరుగైన సౌకర్యాలు కల్పించి వారి సంక్షేమానికి కృషి చేయాలని అచ్చంపేట పబ్లిక్ క్లబ్ ప్రతినిధులు ఆకాంక్షించారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా వ్యవసాయ ఉత్పత్తుల విక్రయాలకు అనుకూల వాతావరణం కల్పించాలని కోరారు. ఈ సందర్భంగా గురువారం అడుపాల గోపాల్‌రెడ్డిని పబ్లిక్ క్లబ్ ప్రతినిధులు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సన్మానించి అభినందనలు తెలిపారు. మార్కెట్ అభివృద్ధితో పాటు రైతుల ప్రయోజనాలకు ప్రాధాన్యతనిస్తూ చైర్మన్ తన పదవీకాలంలో మంచి పేరు సంపాదించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో పబ్లిక్ క్లబ్ అధ్యక్షుడు అంగిరేకుల బిక్షపతి, ప్రధాన కార్యదర్శి కానోజ్ మనోహర్ ప్రసాద్, ఉపాధ్యక్షుడు కందికొండ శ్రీధర్, కోశాధికారి పోకల ప్రవీణ్, సహాయ కార్యదర్శి మహమ్మద్ ఫయుం, క్రీడా కార్యదర్శి మందుల దశరథం, కార్యవర్గ సభ్యులు, గౌరవ సభ్యులు సిద్ధిక్, పిల్లి హరిచంద్ర, కొండూరు చంద్రశేఖర్, బెల్లీ ఆంజనేయులు, కానుగుల శివ తదితరులు పాల్గొన్నారు.

# రైతు బీమా బంద్ చేసి రైతు కుటుంబాల ఉసురు పోసుకుంటున్నరు

ఈ సందర్భంగా హరీశ్ రావు మాట్లాడుతూ.. ఆగస్టు 15 నుంచి సిద్దిపేటలోనే 22 మంది రైతులు మృతి చెందారని, రాష్ట్రవ్యాప్తంగా దాదాపు 3 వేల మంది రైతులు మరణించినట్లు తెలిపారు. ఆగస్టు 14 నుంచి ఎల్ఐసీకి ప్రీమియం చెల్లించకపోవడంతో రైతు బీమా నిలిచిపోయిందని ఆరోపించారు. 2018లో కేసీఆర్ ప్రభుత్వం ప్రారంభించిన ఈ పథకం ద్వారా 2018-19 నుంచి 2023-24 వరకు వివిధ కారణాలతో మరణించిన 1,38,688 మంది రైతుల కుటుంబాలకు రూ.7 వేల కోట్లు అందించినట్లు పేర్కొన్నారు.

రైతు బీమా కోసం ఏటా రూ.1,400 కోట్ల ప్రీమియం చెల్లించి రైతు కుటుంబాలకు భరోసా కల్పించిన పథకాన్ని ఎందుకు నిలిపివేశారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. కొత్త బీమా పథకాన్ని ప్రకటించినప్పటికీ అమలులోకి రాలేదని విమర్శించారు. రైతులకు నీరు, విద్యుత్ అందించడంలోనూ కాంగ్రెస్ ప్రభుత్వం విఫలమైందని ఆరోపించారు. విద్యుత్ కోతలకు అధికారులను బాధ్యులుగా చేయడం సరికాదని, ముఖ్యమంత్రి, ఉపముఖ్యమంత్రి వైఫల్యమే కారణమని వ్యాఖ్యానించారు. రైతు కుటుంబాలకు తక్షణమే రూ.5 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించి, ఎల్ఐసీకి ప్రీమియం చెల్లించడం ద్వారా రైతు బీమాను పునరుద్ధరించాలని హరీశ్ రావు డిమాండ్ చేశారు. రైతు కుటుంబాలకు బీఆర్ఎస్ అండగా ఉంటుందని, అసెంబ్లీలో ఈ అంశాన్ని లేవనెత్తుతామని తెలిపారు.

# చిరునవ్వుల చిన్నారి హన్వికను పరామర్శించిన ఎమ్మెల్యే మేఘారెడ్డి



**చిన్నారికి మెరుగైన వైద్యం అందించాలని వైద్యులకు సూచన - తల్లిదండ్రులకు భరోసా**

**వనపర్తి బ్యూరో, అక్టోబర్ 14 (జనంసాక్షి):** అనారోగ్యంతో ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న చిన్నారి హన్వికను వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి గురువారం పరామర్శించారు. చిన్నారి ఆరోగ్య పరిస్థితిని వైద్యులను అడిగి తెలుసుకుని, మెరుగైన వైద్యం అందించాలని సూచించారు. వనపర్తి పట్టణంలోని పాతకోట 16వ వార్డుకు చెందిన టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జర్నలిస్టు యూనియన్ పట్టణ అధ్యక్షుడు తైలం అరుణ్ రాజ్ కుమార్తె హన్విక (8) పట్టణంలోని కొత్త బస్టాండ్ వెనుక ఉన్న మేఘనాస్ రెయిన్‌బో ఆసుపత్రిలో చికిత్స పొందుతోంది. ఈ విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే ఆసుపత్రికి వెళ్లి చిన్నారిని ఆప్యాయంగా పలకరించారు. ఈ సందర్భంగా చిన్నారి ఆరోగ్య పరిస్థితిని వైద్యుడు డాక్టర్ పంతులాల్‌ను అడిగి తెలుసుకున్నారు. హన్వికకు మెరుగైన వైద్య సేవలు అందించాలని, చిన్నారి ఆరోగ్యం పూర్తిగా కుదుట పడిన తర్వాతే ఆసుపత్రి నుంచి డిశ్చార్జ్ చేయాలని సూచించారు. ఎమ్మెల్యే ఆప్యాయంగా పలకరించడంతో చిన్నారి హన్విక చిరునవ్వులతో సమాధానాలు చెప్పడం అక్కడున్న వారిని ఆకట్టుకుంది. చిన్నారి తల్లిదండ్రులకు ధైర్యం చెబుతూ అధైర్యపడవద్దని భరోసా ఇచ్చారు. అవసరమైన సహాయ సహకారాల కోసం తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని తెలిపారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ మధుసూదన్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్త లక్కాకుల సతీష్, జిల్లా ప్రధాన కార్యదర్శి బ్రహ్మంచారి, జిల్లా యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు వాకిటి ఆదిత్య, దొడగుంటపల్లి కాంగ్రెస్ నాయకుడు అశోక్ రెడ్డి, ఆంధ్రజ్యోతి జిల్లా ఇన్‌చార్జి ముంత భాస్కర్ యాదవ్, 10టీవీ ప్రతినిధి గట్టుపల్లి రవికాంత్, రిపోర్టర్ సంద రఘుబాబు తదితరులు పాల్గొన్నారు.

# భర్తపై పెట్రోల్ పోసి హత్య చేసిన భార్య అరెస్ట్

- **రిమాండ్‌కు తరలింపు: డీఎస్పీ నల్లపు లింగయ్య**



**నారాయణపేట, అక్టోబర్ 15(జనంసాక్షి):** భర్తపై పెట్రోల్ పోసి నిప్పంటించి హత్య చేసిన భార్యను అరెస్ట్ చేసి రిమాండ్ కు తరలించినట్లు నారాయణపేట డి ఎస్పి ఎన్.లింగయ్య తెలిపారు. మరికల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని మద్వార్ గ్రామంలో భర్తపై పెట్రోల్ పోసి నిప్పంటించి హత్య చేసినట్లు ఆరోపణలు ఎదుర్కొంటున్న భార్య రాములమ్మను పోలీసులు అరెస్ట్ చేశారు. గురువారం మరికల్ పోలీస్ స్టేషన్‌లో ఏర్పాటు చేసిన పత్రికా సమావేశంలో డీఎస్పీ నల్ల పు లింగయ్య ఈ కేసుకు సంబంధించిన వివరాలను వెల్లడించారు. మద్వార్ గ్రామానికి చెందిన తెలపల్లి బాలస్వామి (46) వ్యవసాయం చేసుకుంటూ జీవనం సాగించేవారు. ఆయనకు రాములమ్మతో సుమారు 28 సంవత్సరాల క్రితం వివాహం కాగా, వీరికి ఇద్దరు కుమారులు ఉన్నా రు. పోలీసుల దర్యాప్తు ప్రకారం, బాలస్వామికి గ్రామంలోని మరో మహిళ తో వివాహేతర సంబంధం ఉందనే విషయంపై భార్యా భర్తల మధ్య తరచూ గొడవలు జరిగేవి. ఈ నేపథ్యం లో భర్తపై కోపం పెంచుకు న్న రాములమ్మ అతడిని హత్య చేయాలని నిర్ణయిం చుకున్నట్లు దర్యాప్తులో వెల్లడైందని తెలిపారు.

ఈ క్రమంలో 2026 సెప్టెంబ ర్ 24వ తేదీ అర్ధరాత్రి దాటిన తర్వాత బాలస్వామి ఇంట్లో నిద్రిస్తున్న సమ యంలో, వ్యవసాయ పను ల కోసం ఇంట్లో ఉంచిన పెట్రోల్‌ను అతడిపై పోసి నిప్పంటించినట్లు నిందితు రాలిపై ఆరోపణలు ఉన్నాయి. ఈ ఘటనలో బాల స్వామికి తీవ్ర కాలిన గాయాలయ్యాయి. మొదట మహబూబ్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి, అనంతరం మెరుగైన చికిత్స కోసం హైదరాబాద్‌లోని ఉస్మానియా జనరల్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ చికిత్స పొందుతూ సెప్టెంబర్ 25వ తేదీన బాలస్వామి మృతి చెందాడు. అయితే, ఈ ఘటనపై తొలుత రాములమ్మ పోలీసులకు తెలిపిన వివరాలు అను మానాలకు తావివ్వడంతో పోలీసులు వివిధ కోణాల్లో దర్యాప్తు చేపట్టారు. గుర్తు తెలియని వ్యక్తి ఇంటి తలు పులు తట్టి, కత్తితో బెదిరించి తన భర్తకు నిప్పంటించి నట్లు నిందితురాలు మొదట తెలిపినట్లు పోలీసులు పేర్కొన్నారు. అయితే, సాక్షుల వాంగ్మూలాలు, సంఘటనా స్థలంలో సేక రించిన ఆధారాలు, ఇతర వివరాలను పరిశీలించి విచారణ కొనసాగించగా, ఈ హత్యలో రాములమ్మ పాత్ర వెలుగులోకి వచ్చిన ట్లు తెలిపారు. దర్యాప్తులో భాగంగా సేకరించిన ఆధా రాల ఆధారంగా నిందితు రాలు రాములమ్మను అదుపులోకి తీసుకొని విచారించగా నేరాన్ని అంగీకరించినట్లు వెల్ల డించారు. ఈ కేసులో నిందితురాలిపై భారతీయ న్యాయ సంహిత సెక్షన్లు 103(1), 238 కింద కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించడం జరిగిందని తెలిపారు. ఈ హత్య కేసును ఛేదించిన మరికల్ సీఐ భగవంత్ రెడ్డి, ఎస్ఐ రామ్ లాల్, మహిళ ఎస్ఐ మహే శ్వరి, హెడ్ కానిస్టేబుల్, శిరీష కానిస్టేబులు సమీర,రజిత ఇతర పోలీ సు సిబందినీ డీఎస్పీ అభినందించారు.

# వనపర్తి పీజీ కేంద్రంలో బాలికలు, బాలుర వసతి గృహాల నిర్మాణాలకు శంకుస్థాపన



**వనపర్తి,బ్యూరో అక్టోబర్ 15 (జనంసాక్షి):** పాలమూరు విశ్వవిద్యాలయం పరిధిలోని వనపర్తి పీజీ కేంద్రంలో రూ.15 కోట్ల వ్యయంతో నిర్మించనున్న బాలికలు, బాలుర వసతి గృహాల నిర్మాణాలకు గురువారం శంకుస్థాపన చేశారు. వనపర్తి ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డి, పాలమూరు విశ్వవిద్యాలయ ఉపకులపతి ఆచార్య జి.ఎన్. శ్రీనివాస్ సంయుక్తంగా ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపకులపతి ఆచార్య జి.ఎన్. శ్రీనివాస్ మాట్లాడుతూ, విద్యార్థులకు మెరుగైన వసతి సౌకర్యాలు కల్పించేందుకు రూ.15 కోట్లతో రెండు హాస్టళ్లను నిర్మిస్తున్నట్లు తెలిపారు. వివిధ జిల్లాల నుంచి ఉన్నత విద్య కోసం వనపర్తి పీజీ కేంద్రానికి వచ్చే విద్యార్థులకు ఈ వసతి గృహాలు ఎంతో ఉపయోగపడతాయని పేర్కొన్నారు. ముఖ్యంగా దూర ప్రాంతాల విద్యార్థులకు వసతి సమస్యలు తొలగి, ప్రశాంత వాతావరణంలో చదువుకునేందుకు అవకాశం కలుగుతుందన్నారు. విశ్వవిద్యాలయ రిజిస్ట్రార్ ఆచార్య పి. రమేష్ బాబు మాట్లాడుతూ, వనపర్తి పీజీ కేంద్రం ప్రారంభమైనప్పటి నుంచి విద్యార్థులు ఎదురుచూస్తున్న వసతి గృహాల నిర్మాణాలకు శంకుస్థాపన జరగడం అభివృద్ధిలో కీలక మైలురాయిగా నిలుస్తుందన్నారు. ఈ భవనాలు విద్యార్థుల సంక్షేమానికి, ఉన్నత విద్యాభివృద్ధికి, మౌలిక సదుపాయాల విస్తరణకు దోహదపడతాయని తెలిపారు. పీజీ కేంద్రం ప్రిన్సిపల్ డాక్టర్ జి. భగవంత్ రెడ్డి మాట్లాడుతూ, గత పదేళ్లుగా విద్యార్థులకు హాస్టల్ సౌకర్యం కల్పించాలన్న ఆకాంక్ష నెరవేరుతున్నందుకు సంతోషంగా ఉందన్నారు. వసతి గృహాల నిర్మాణానికి కృషి చేసిన ఉపకులపతి ఆచార్య జి.ఎన్. శ్రీనివాస్, రిజిస్ట్రార్ ఆచార్య పి. రమేష్ బాబు, ఎమ్మెల్యే తూడి మేఘారెడ్డికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఈ నిర్మాణాలతో పీజీ కేంద్రం మరింత అభివృద్ధి చెందుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో వనపర్తి మున్సిపల్ చైర్‌పర్సన్ మిడిదొడ్డి మాధవి, వైస్ చైర్మన్ జి. మధుసూదన్ గౌడ్, నాలుగో వార్డు కౌన్సిలర్ జి. శరభంద, విశ్వవిద్యాలయ అధికారులు, పీజీ కేంద్రం అధ్యాపకులు అంకం భాస్కర్, డాక్టర్ చంద్రశేఖర్ రెడ్డి, డాక్టర్ టి. కురుమూర్తి, డాక్టర్ ఖాజా మొయినుద్దీన్, డాక్టర్ సంజీవ్ కుమార్, డాక్టర్ ఆర్. శివాదిత్య, ఇతర అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థులు, పాల్గొన్నారు.

# రేవల్లిలో అర్ధరాత్రి వ్యక్తిపై దాడి కలకలం

- వ్యక్తిపై ఇనుపరాడ్ తో దాడి, బైక్ దగ్ధం
- భార్య సింధు ఫిర్యాదు మేరకు కేసు నమోదు



**రేవల్లి, అక్టోబర్ 15 (జనంసాక్షి):** రేవల్లి గ్రామంలో అర్ధరాత్రి గుర్తుతెలియని దుండగుల దాడి కలకలం రేపింది. గ్రామానికి చెందిన మాదర మోని శివలింగం ఇంటికి తేది: 15.10.2026 రోజు అర్ధరాత్రి సుమారు 02 గంటల సమయంలో గుర్తుతెలియని వ్యక్తులు వచ్చి, అతడిని ఇనుపరాడ్డుతో కొట్టి గాయపరిచారని, అనంతరం ఇంటి ముందు ఉన్న తన హెచ్ ఎఫ్ డీలక్స్ బైకుకు నిప్పు పెట్టి కాల్చి పారిపోయారని బాధితుడి భార్య సింధు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సింధు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నామని రేవల్లి మండల ఎస్సై రజిత తెలిపారు. దాడికి గల కారణాలు తెలియాల్సి ఉంది.

## ప్రజల ఓటు హక్కును
# కాలరాసే హక్కు ఎవరికీ లేదు



**సిద్దిపేట బ్యూరో, అక్టోబర్ 15 (జనంసాక్షి):** ఓటర్ల జాబితా సవరణలో భాగంగా చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియలో గందరగోళం నెలకొందని కవులు, రచయితలు, జర్నలిస్టులు, ప్రజాసంఘాల ప్రతినిధులు ఆరోపించారు. సిద్దిపేట ప్రెస్‌క్లబ్‌లో మంజీరా రచయితల సంఘం, టీయూడబ్ల్యూజే (ఐజేయూ), ప్రజాస్వామ్య పరిరక్షణ వేదిక తదితర సంఘాల ఆధ్వర్యంలో చర్చాగోష్టి నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అర్హులైన ఓటర్ల పేర్లు తొలగుతున్నాయంటూ ఆందోళన వ్యక్తం చేశారు. ఓటర్ల జాబితాలో పారదర్శకత పాటించి, అర్హులందరికీ ఓటు హక్కు కల్పించాలని డిమాండ్ చేశారు. సీఈసీ జ్ఞానేశ్ కుమార్ వ్యవహారంపై అనుమానాలు ఉన్నాయని పేర్కొంటూ, ఎస్ఐఆర్ ప్రక్రియను నిలిపివేయాలని కోరారు. ఢిల్లీ వేదికగా నిరసన తెలుపుతున్న యువత, విద్యార్థులపై నిర్బంధ చర్యలను ఖండించారు. అరెస్టు చేసిన వారిని వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య హక్కులను పరిరక్షించేందుకు ఉద్యమిస్తున్న వారికి మద్దతు ప్రకటించారు. సమావేశానికి సిద్దెంకి యాదగిరి అధ్యక్షత వహించగా, కె. రంగాచార్య, పొన్నాల బాలయ్య, నందిని భగవాన్ రెడ్డి, తోట అశోక్, గంభీర్రావుపేట యాదగిరి, పోచబోయిన శ్రీహరి, కూతురు రాజిరెడ్డి, వి. సంతోష్ తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్యపై సభ్యుల ఆగ్రహం

**పత్తి కొనుగోళ్లపై స్పష్టత ఇవ్వాలని సర్పంచ్ డిమాండ్**



**సంగారెడ్డి బ్యూరో, అక్టోబర్ 15 (జనంసాక్షి):** మండల అభివృద్ధి కార్యాలయంలో ఎంపీడీవో అంజయ్య అధ్యక్షతన మండల సర్వసభ్య సమావేశం వాడివేడిగా జరిగింది. గ్రామాల్లో తాగునీటి సమస్యలు, వర్షాభావ పరిస్థితులు, పత్తి కొనుగోళ్లపై సభ్యులు అధికారులను నిలదీశారు. వేసవిలో నీటి ఎద్దడి రాకుండా ముందస్తు చర్యలు చేపట్టాలని మండల ప్రత్యేక అధికారి రామాచారి సూచించారు. ఈ ఏడాది సాధారణ వర్షపాతంలో 40 శాతం మాత్రమే నమోదైందని వ్యవసాయ అధికారి అనితారెడ్డి తెలిపారు. రైతులు ఆరుతడి పంటల సాగుపై దృష్టి పెట్టాలని సూచించారు. పత్తి కొనుగోలు కేంద్రాలపై స్పష్టత లేదని పెద్దగోపులారం సర్పంచ్ బుడ్డ మల్లేశం ప్రశ్నించగా, సీసీఐ కొనుగోళ్లపై ఇంకా నిర్ణయం రాలేదని ఏవో తెలిపారు. రైతులు ఫార్మర్ రిజిస్ట్రేషన్ చేయించుకోవాలని సూచించారు. సమావేశంలో తహసీల్దార్ రంగారావు, అధికారులు, సర్పంచులు పాల్గొన్నారు.

# తాగునీటి కొరత రాకుండా ముందస్తు చర్యలు

సంగారెడ్డి, కామారెడ్డి, నిజామాబాద్, మెదక్ జిల్లాల్లో తాగునీటి సరఫరాకు ఇబ్బందులు తలెత్తకుండా ప్రత్యామ్నాయ చర్యలు చేపట్టాలని సూచించారు. సింగూరు, మంజీరా జలాశయాల్లో నీటి నిల్వలు, భూగర్భ జలాల పరిస్థితులను పరిగణనలోకి తీసుకొని నీటిని ప్రణాళికాబద్ధంగా వినియోగించాలన్నారు. గ్రామాల వారీగా తాగునీటి అవసరాలను గుర్తించి కార్యాచరణ ప్రణాళికలు రూపొందించాలని, అవసరమైన చోట ట్యాంకర్ల ద్వారా నీటిని సరఫరా చేయడంతో పాటు బోరుబావులను అద్దెకు తీసుకోవాలని తెలిపారు. అవసరమైన పనులకు సంబంధించిన ఒప్పంద ప్రక్రియను నవంబర్ నెలాఖరులోగా పూర్తి చేయాలని ఆదేశించారు.

**పంటల రక్షణకు ప్రత్యేక కార్యాచరణ...**

రానున్న 15-20 రోజులు పంటల రక్షణకు అత్యంత కీలకమని సీఎస్ పేర్కొన్నారు. వ్యవసాయ అధికారులు క్షేత్రస్థాయిలో పంటలను పరిశీలించి రైతులకు సూచనలు అందించాలన్నారు. విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లపై అధిక భారం పడకుండా నాణ్యమైన విద్యుత్ సరఫరా చేయాలని సూచించారు. నీటి లభ్యతకు అనుగుణంగా ఆరుతడి, స్వల్పకాలిక ప్రత్యామ్నాయ పంటల సాగుపై రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. పశుగ్రాసం కొరత నివారణకు చర్యలు చేపట్టాలని, వీబీ-జీ రామ్ జీ పథకం కింద నీటి సంరక్షణ పనులు, నీటి నిల్వ కుంటల నిర్మాణానికి అనువైన ప్రాంతాలను గుర్తించాలని సూచించారు.

**పత్తి పంట పరిశీలన...**

పుల్కల్ మండలం చౌటకూర్‌లో కౌలు రైతు గొల్ల మహేష్ సాగు చేస్తున్న ఏడు ఎకరాల పత్తి పంటను సీఎస్ పరిశీలించారు. వర్షాభావంతో దిగుబడి తగ్గే అవకాశం ఉందని రైతు వివరించగా, తక్కువ నీటితో సాగు చేయగల స్వల్పకాలిక కూరగాయ పంటలపై దృష్టి పెట్టాలని సూచించారు. ట్రాన్స్‌కో సీఎండీ జితేష్ వి. పాటిల్ మాట్లాడుతూ ఆకుకూరలు, కూరగాయల సాగుతో పాటు కోళ్లు, గొర్రెల పెంపకం వంటి అనుబంధ రంగాల ద్వారా అదనపు ఆదాయం పొందేలా రైతులకు అవగాహన కల్పించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ చైతన్య రెడ్డి, సబ్ కలెక్టర్ ఉమా హారతి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# జయమ్మ రిజర్వాయర్ నిర్మాణంతో పేట ప్రాంతం సస్యశ్యామలం

రాజకీయాల్లో ఎన్నో ఒడిదుడుకులు ఎదురైనా పట్టించుకోకుండా ఈ ప్రాంత అభివృద్ధి, ప్రజల సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్నామన్నారు. పేర్కొన్నారు. దివంగత నార్సిరెడ్డి గారి ఆశయ సాధనకు ఈ ప్రాజెక్టును అంకితం చేస్తున్నానని భావోద్వేగంతో ప్రకటించారు.

**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి కృతజ్ఞతలు....**

మక్తల్-నారాయణపేట-కొడంగల్ సాగునీటి ప్రాజెక్టు మంజూరు లో మరియు  వేగవంతంగా నిర్మాణ పనులు ముందుకు సాగేందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సహకారం అందించారని పేర్కొంటూ, ప్రాజెక్టుకు సంబంధించిన ప్రభుత్వ ఉత్తర్వులు, గ్రీన్ ఛానల్ ద్వారా చెల్లింపులు, నిర్వాసిత రైతులకు ఎకరాకు 20 లక్షల పరిహారం పెంపు వంటి అంశాలను ప్రస్తావించారు. ఈ ప్రాంత ప్రజల తరపున ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు. ప్రాజెక్టు పనులకు ఎలాంటి ఆటంకాలు ఎదురైనా వాటిని అధిగమించి నిర్మాణాన్ని పూర్తి చేస్తామని స్పష్టం చేశారు.

**భూములు కోల్పోయిన రైతుల త్యాగాలను గౌరవిస్తాం...**

రిజర్వాయర్ కోసం భూములు అందించిన రైతుల త్యాగాలను మరువమని, వారిని గౌరవిస్తామని కుంభం శివకుమార్ రెడ్డి అన్నారు. ప్రతి రైతుకు న్యాయం జరిగేలా సంబంధిత అధికారులతో మాట్లాడుతున్నామని తెలిపారు. రైతుల భూముల్లో ఉన్న బావులు, బోర్లు, చెట్లు, షెడ్లు తదితర ఆస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి, అర్హత కలిగిన ప్రతి ఒక్కటి నమోదు చేయాలని అధికారులను కోరారు. పరిహారం విషయంలో ఏ రైతుకూ అన్యాయం జరగకూడదని స్పష్టం చేశారు. భూములు కోల్పోయిన కుటుంబాలు తమ జీవనాధారాన్ని కోల్పోయి ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని కోరారు. రైతులు తనపై, ఎమ్మెల్యే డాక్టర్. చిట్టెం. పర్ణిక రెడ్డి పై ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటమని ఈ ప్రాంత ప్రజల సంక్షేమం కోసం విద్యా, వైద్య రంగాలకు వందల కోట్ల అభివృద్ధి నిధులు తీసుకొచ్చి అభివృద్ధి పనులు చేపడుతున్నామని, తమ చివరి శ్వాస వరకు ఈ ప్రాంత ప్రజల అభివృద్ధి కోసం కట్టుబడి పని చేస్తామని హామీ ఇచ్చారు.

**రైతుల సహకారంతో ప్రాజెక్టు విజయవంతం కావాలి...**

ప్రాజెక్టు నిర్మాణానికి భూములు అందించిన రైతులకు, గ్రామ సర్పంచ్ అంజనేయులుకు, ఇరిగేషన్ మరియు రెవెన్యూ శాఖల అధికారులకు, ప్రజాప్రతినిధులకు, కార్యక్రమ నిర్వహణకు సహకరించిన ప్రతి ఒక్కరికీ కుంభం శివకుమార్ రెడ్డి ధన్యవాదాలు తెలిపారు. జయమ్మ రిజర్వాయర్ నిర్మాణ పనులు విజయవంతంగా పూర్తయి, నారాయణపేట ప్రాంతం సస్యశ్యామలంగా మారాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమం ఇరిగేషన్ శాఖ అధికారులు, రెవిన్యూ అధికారులు, ప్రజాప్రతినిధులు, మాజీ ప్రజాప్రతినిధులు కాంగ్రెస్ పార్టీ నాయకులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

## దసరా సెలవుల ప్రభావం..

# 44వ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ!

**బాలానగర్, అక్టోబర్ 15 (జనంసాక్షి):**

దసరా సెలవుల నేపథ్యంలో 44వ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ ఒక్కసారిగా పెరిగింది. ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లా నుంచి హైదరాబాద్ వైపు ప్రజలు పెద్ద సంఖ్యలో ప్రయాణాలు సాగిస్తుండటంతో బాలానగర్ మీదుగా వెళ్లే జాతీయ రహదారిపై వాహనాల రాకపోకలు అధికమయ్యాయి. పండుగ సెలవులు ముగియడం, తిరిగి విధులు, వ్యాపారాలు, ఇతర పనుల నిమిత్తం హైదరాబాద్‌కు చేరుకునేందుకు ప్రజలు ప్రయాణాలు ప్రారంభించడంతో జాతీయ రహదారిపై ట్రాఫిక్ రద్దీ నెలకొంది.

దసరా పండుగను తమ కుటుంబ సభ్యులు, బంధుమిత్రులతో కలిసి సంతోషంగా జరుపుకునేందుకు హైదరాబాద్‌లో నివసించే పలువురు తమ స్వగ్రామాలకు వెళ్లారు. పండుగ వేడుకలు ముగియడంతో తిరిగి హైదరాబాద్ బాట పట్టారు. దీంతో ఉమ్మడి మహబూబ్‌నగర్ జిల్లాలోని వివిధ గ్రామాల నుంచి హైదరాబాద్ వైపు వెళ్లే వాహనాలతో 44వ జాతీయ రహదారిపై రద్దీ పెరిగింది. ముఖ్యంగా బాలానగర్ మండల పరిధిలోని జాతీయ రహదారిపై కార్లు, ద్విచక్ర వాహనాలు, ఇతర ప్రైవేట్ వాహనాలు పెద్ద సంఖ్యలో రాకపోకలు సాగిస్తున్నాయి.

**పండుగ సెలవులతో పెరిగిన రాకపోకలు**

దసరా సెలవుల కారణంగా గత కొన్ని రోజులుగా సొంతూళ్లకు వెళ్లిన ప్రజలు తిరుగు ప్రయాణం ప్రారంభించడంతో జాతీయ రహదారిపై వాహనాల సంఖ్య పెరిగింది. హైదరాబాద్‌లో ఉద్యోగాలు చేసేవారు, వ్యాపారులు, విద్యార్థులు, ఇతర పనుల నిమిత్తం నగరంలో నివసించేవారు తిరిగి తమ గమ్యస్థానాలకు చేరుకునేందుకు ప్రయాణిస్తున్నారు.

దీంతో మహబూబ్‌నగర్ నుంచి హైదరాబాద్ వైపు వెళ్లే మార్గంలో వాహనాల రాకపోకలు పెరిగి రహదారి రద్దీగా మారింది.

ఒకవైపు పండుగ ప్రయాణాలు, మరోవైపు నిత్యం రాకపోకలు సాగించే వాహనాలతో జాతీయ రహదారిపై ట్రాఫిక్ ఒత్తిడి పెరుగుతోంది. వాహనాలు అధిక సంఖ్యలో రహదారిపైకి రావడంతో ప్రయాణికులు అప్రమత్తంగా ప్రయాణించాల్సిన పరిస్థితి నెలకొంది. ముఖ్యంగా కుటుంబ సభ్యులతో కలిసి ప్రయాణించే వారు ట్రాఫిక్ రద్దీని దృష్టిలో ఉంచుకొని తమ ప్రయాణాలకు తగిన సమయం కేటాయిస్తున్నారు.

**మరో రెండు, మూడు రోజులు రద్దీ కొనసాగే అవకాశం**

దసరా సెలవుల నేపథ్యంలో హైదరాబాద్ నుంచి స్వగ్రామాలకు వెళ్లిన ప్రజలు తిరిగి నగరానికి చేరుకుంటుండటంతో రాబోయే రెండు, మూడు రోజుల పాటు 44వ జాతీయ రహదారిపై వాహనాల రద్దీ కొనసాగే అవకాశం ఉందని స్థానికులు అభిప్రాయపడుతున్నారు. సెలవుల అనంతరం ఉద్యోగులు, విద్యార్థులు తమ రోజువారీ కార్యకలాపాలకు తిరిగి హాజరుకావాల్సి ఉండటంతో హైదరాబాద్ వైపు ప్రయాణించే వారి సంఖ్య మరింత పెరిగే అవకాశముంది.

ఈ నేపథ్యంలో వాహనదారులు తొందరపాటు ప్రయాణాలు చేయకుండా, ట్రాఫిక్ నిబంధనలు పాటిస్తూ ముందుకు సాగాలని సూచిస్తున్నారు. ప్రయాణ సమయంలో వాహనాల మధ్య తగిన దూరం పాటించడం, అతివేగాన్ని నివారించడం, రహదారిపై అప్రమత్తంగా ఉండటం ద్వారా ప్రమాదాలను నివారించవచ్చని పేర్కొంటున్నారు.

# మున్సిపాలిటీల సమగ్ర అభివృద్ధి ధ్యేయం

కలెక్టరేట్ కార్యాలయంలో వీడియో సమావేశ మందిరంలో జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల మున్సిపల్ కమిషనర్స్ మున్సిపల్ సిబ్బందితో జిల్లాలోని నాలుగు మున్సిపాలిటీల సమగ్రాభివృద్ధిపై సమీక్షించారు.

ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ నగేష్ మాట్లాడుతూ మున్సిపాలిటీలు ప్రగతి పథంలో నడవాలంటే కమిషనర్స్ ప్రణాళిక బద్ధంగా మున్సిపల్ సిబ్బంది సమగ్ర కార్య చరణతో ముందుకు నడుపుతూ శానిటేషన్ లో భాగంగా పరిసరాల పరిశుభ్రతపై దృష్టి సారిస్తూ మన మన పట్టణం, మన ఇల్లు మన పరిసరాలు పరిశుభ్రతకు నిలయాలుగా మారే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు ప్రాపర్టీ టాక్స్ వసూలు చేసే విషయంలో లక్ష్యాలకు అనుగుణంగా ముందుకు పోవాలన్నారు నగరాభివృద్ధి పథకంలో భాగంగా ఎస్డిఎఫ్సి , అమృత్, స్వచ్ఛభారత్ మిషన్  ..మున్సిపల్ పెండింగ్ పనులు వేగం పెంచాలని,100 శాతం పన్నులు వసూలు చేసేలా ప్రణాళికలు సిద్ధం చేయాలన్నారు. మెదక్ , నర్సాపూర్ రామాయంపేట తూప్రాన్ మున్సిపల్ పరిధిలో ఉన్న పెండింగ్ పనులు పూర్తి చేసి, పట్టణాలను పరిశుభ్రంగా ఉంచాలని, చెత్తను 4 రకాలు గా వేరు చేయాలని ,త్రాగునీటి సమస్య రాకుండా చూడాలని , వీది దీపాలు క్రమం తప్పకుండా వెలగాలని, పట్టణ అభివృద్ధికి నిరంతరం కృషి చేయాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మెదక్ మున్సిపల్ కమిషనర్ నవీన్, రామాయంపేట తూప్రాన్ నర్సాపూర్ మున్సిపల్ కమిషనర్ మున్సిపల్ సిబ్బంది, తదితరులు  పాల్గొన్నారు.

# పోలీస్ దర్బార్ నిర్వహించిన జిల్లా ఎస్పీ వినీత్

**ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ..** జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణలో ఆర్మడ్ రిజర్వ్ పోలీసుల పాత్ర ఎంతో కీలకమని, వారు అందిస్తు న్న సేవలు అభినంద నీయమని పేర్కొన్నారు. విధి నిర్వహణలో ఇదే అంకితభావంతో, క్రమ శిక్షణతో పనిచేస్తూ జిల్లా పోలీస్ శాఖకు, తెలంగాణ పోలీస్ శాఖకు మంచి పేరు తీసుకురావాలని సూచిం చారు. పోలీస్ శాఖలో క్రమశిక్షణ, సమయపాలన అత్యంత ముఖ్యమైనవని, ప్రతి పోలీస్ సిబ్బంది వాటి ని తప్పనిసరిగా పాటిం చాలని ఎస్పీ స్పష్టం చేశా రు. విధులకు సకాలంలో హాజరుకావడం, ఉన్నతా ధికారుల ఆదేశాలను పాటించడం, అప్పగించిన బాధ్యతలను సమర్థవం తంగా నిర్వహించడం ప్రతి ఒక్కరి కర్తవ్యమని తెలి పారు. పోలీస్ సిబ్బంది తమ విధులను బాధ్య తాయుతంగా నిర్వహిస్తూ, వృత్తిపరమైన నైపుణ్యా లను నిరంతరం మెరుగు పరుచుకోవాలని సూచిం చారు. అలాగే, ప్రతి పోలీస్ సిబ్బంది యూనిఫామ్‌ను పరిశుభ్రంగా ఉంచుకోవ డంతో పాటు, మంచి టర్నౌట్‌ను కలిగి ఉండా లని, విధి నిర్వహణలో వృత్తిపరమైన హుందా తనాన్ని ప్రదర్శించాలని సూచించారు. పోలీసుల ప్రవర్తన, క్రమశిక్షణ ప్రజల్లో పోలీస్ శాఖపై నమ్మకాన్ని పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని పేర్కొ న్నారు. ప్రజలకు సేవ చేసే గొప్ప అవకాశం పోలీస్ శాఖలో పనిచేసే ప్రతి ఒక్కరికీ లభిస్తుందని ఎస్పీ తెలిపారు. ప్రజల సమస్య లను ఓపికగా వినడం, బాధితులకు న్యాయం జరిగేలా చట్టపరిధిలో చర్యలు తీసుకోవడం, ఆపదలో ఉన్నవారికి అండగా నిలవడం ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది బాధ్యత అని పేర్కొన్నారు. ప్రజలతో మర్యాదగా వ్యవహరిస్తూ, పోలీస్ శాఖపై ప్రజలకు మరింత విశ్వాసం కలిగేలా పనిచే యాలని సూచించారు.

పోలీస్ సిబ్బంది సంక్షేమం, వారి సమస్యల పరిష్కారా నికి జిల్లా పోలీస్ శాఖ ప్రాధాన్యతనిస్తుందని, సిబ్బంది తమ విధులను సమర్థవంతంగా నిర్వహిం చేందుకు అవసరమైన సహకారం అందించేందుకు కృషి చేస్తామని ఎస్పీ తెలిపారు. ప్రతి ఒక్కరూ బాధ్యత, క్రమశిక్షణ, అంకి తభావంతో పనిచేస్తూ ప్రజలకు మెరుగైన సేవలు అందించాలని ఈ సంద ర్భంగా ఎస్పీ పిలుపుని చ్చారు. ఈ సమావేశంలో అదనపు ఎస్పీ రియాజ్ హుల్ హక్, ఆర్ ఐ విజయ్ భాస్కర్, ఆర్ ఎస్సై శిరీష, ఆర్మడ్ రిజర్వ్ పోలీసులు తది తరులు పాల్గొన్నారు.

## అచ్చంపేట వ్యవసాయ

# మార్కెట్ నూతన పాలకవర్గం ప్రమాణస్వీకారం

**అచ్చంపేట, అక్టోబర్ 15 (జనంసాక్షి):**



అచ్చంపేట వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన పాలకవర్గ ప్రమాణస్వీకార మహోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి నాగర్‌కర్నూల్ పార్లమెంట్ సభ్యులు డాక్టర్ మల్లు రవి, అచ్చంపేట ఎమ్మెల్యే డాక్టర్ చిక్కుడు వంశీకృష్ణ, నాగర్‌కర్నూల్ ఎమ్మెల్యే కూచుకుళ్ల రాజేష్ రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.

ఈ సందర్భంగా వ్యవసాయ మార్కెట్ కమిటీ నూతన చైర్మన్‌గా గోపాల్ రెడ్డి, వైస్ చైర్మన్‌గా శివ గౌడ్‌తో పాటు పాలకమండలి డైరెక్టర్లు ప్రమాణస్వీకారం చేసి బాధ్యతలు స్వీకరించారు. నూతన పాలకవర్గానికి నాయకులు, ప్రజాప్రతినిధులు శుభాకాంక్షలు తెలిపారు.

**రైతులకు మెరుగైన సేవలు అందించాలి...**

ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ, రైతుల సంక్షేమమే ధ్యేయంగా నూతన పాలకవర్గం పనిచేయాలని ఆకాంక్షించారు. వ్యవసాయ మార్కెట్‌ను మరింత అభివృద్ధి చేయడంతో పాటు రైతులకు మెరుగైన మార్కెటింగ్ సదుపాయాలు కల్పించాలని సూచించారు. మార్కెట్‌కు వచ్చే రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా పారదర్శకంగా, సమర్థవంతంగా సేవలు అందించాలని పేర్కొన్నారు.

**మార్కెట్ అభివృద్ధికి సమష్టి కృషి...**

వ్యవసాయ మార్కెట్ ద్వారా రైతులకు అవసరమైన సౌకర్యాలు కల్పిస్తూ, వారి సమస్యల పరిష్కారానికి నూతన పాలకవర్గం ప్రాధాన్యత ఇవ్వాలని నాయకులు పిలుపునిచ్చారు. రైతుల ప్రయోజనాలను కాపాడుతూ మార్కెట్ అభివృద్ధికి అందరూ సమష్టిగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు, ప్రజాప్రతినిధులు, మార్కెట్ కమిటీ సభ్యులు, పార్టీ శ్రేణులు, రైతులు తదితరులు పాల్గొన్నారు.

# మహిళల ఆత్మీయతకు.. తెలంగాణ సంస్కృతికి ప్రతీక బతుకమ్మ

**జిల్లా కలెక్టరేట్‌లో ఘనంగా బతుకమ్మ వేడుకలు.. పాటలు, నృత్యాలతో సందడి చేసిన మహిళా అధికారులు**







**మేడ్చల్ జిల్లా ప్రతినిధి, అక్టోబర్ 14 (జనంసాక్షి):** బతుకమ్మ పండుగ తెలంగాణ మహిళల ఆత్మీయత, సమైక్యతకు ప్రతీక అని జిల్లా యంత్రాంగం పేర్కొంది. ప్రకృతి సమతుల్యత, పర్యావరణ పరిరక్షణతోపాటు మహిళల సాధికారత, సమాజంలో వారి పాత్రను చాటిచెప్పే పండుగగా బతుకమ్మ నిలుస్తుందని తెలిపింది. జిల్లా కలెక్టర్ కార్యాలయంలో గురువారం వివిధ శాఖల ఆధ్వర్యంలో బతుకమ్మ వేడుకలను అంగరంగ వైభవంగా నిర్వహించారు. తెలంగాణ సంప్రదాయాలు, సంస్కృతి ఉట్టిపడేలా రంగురంగుల పూలతో బతుకమ్మలను అలంకరించి మహిళలు ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. బతుకమ్మ పాటలు, నృత్యాలతో కలెక్టరేట్ ప్రాంగణం సందడిగా మారింది. జిల్లా కలెక్టర్ సతీమణి రాధా, డిప్యూటీ కలెక్టర్లు మోక్షిత, బరీరా ఫరీద్, లా ఆఫీసర్ చంద్రావతి, జిల్లా బీసీ సంక్షేమ అధికారి ఝాన్సీరాణి, జిల్లా ఎస్టీ సంక్షేమ అధికారి పద్మజ, జిల్లా వ్యవసాయ అధికారి చంద్రకళ, ఎస్టీఓ అలివేలుమంగ తదితరులు బతుకమ్మ ఆడుతూ సందడి చేశారు. తెలంగాణ గెజిటెడ్ ఆఫీసర్స్ అసోసియేషన్, డీఆర్డీఓ, జిల్లా వ్యవసాయ, ఉద్యానవన శాఖలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనారిటీ సంక్షేమ శాఖల సంయుక్త ఆధ్వర్యంలో ఈ వేడుకలు నిర్వహించారు. తెలంగాణ సాంస్కృతిక సారథులు ఆలపించిన బతుకమ్మ పాటలు అందరినీ ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో జిల్లా ఉద్యానవన అధికారి శ్రీధర్, డీఆర్డీఓ సాంబశివరావు, జిల్లా సంక్షేమ అధికారి వినోద్ కుమార్, కలెక్టరేట్ మహిళా సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.





## రాంపల్లిలో మహంకాళి అమ్మవారికి
# అనంత్ రెడ్డి ప్రత్యేక పూజలు

**శరన్నవరాత్రి ఉత్సవాల్లో పాల్గొన్న మాజీ కౌన్సిలర్.. శాలువాతో సన్మానించిన ఆలయ కమిటీ**

**కీసర, అక్టోబర్ 15 (జనంసాక్షి):** నాగారం డివిజన్ రాంపల్లిలో నిర్వ హిస్తున్న శ్రీ మహంకాళి అమ్మవారి 34వ దసరా శ్రీదేవి శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా నాగారం మున్సిపల్ మాజీ కౌన్సిలర్ కౌకుట్ల అనంత్ రెడ్డి పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వ హించారు.

శ్రీ మహంకాళి అమ్మవారి ఆలయంలో జరుగుతున్న శరన్నవరాత్రి ఉత్సవాల్లో భాగంగా ఐదో రోజు అమ్మవారు శ్రీ లలితా త్రిపుర సుందరి దేవి అలంకరణలో భక్తులకు దర్శన మిచ్చారు. ఈ సందర్భంగా మాజీ కౌన్సిలర్ కౌకుట్ల అనంత్ రెడ్డి అమ్మవారిని దర్శించుకుని ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం ఆలయ కమిటీ సభ్యు లు ఆయనను శాలువాతో సన్మానించి తీర్థప్రసాదాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ ఉపాధ్యక్షుడు క్యాసారం సురేందర్ గౌడ్, ప్రధాన కార్యదర్శి నెల్లుట్ల విజయ్ భాస్కర్, కోశాధికారి దొడ్డి బాల నరసింహ, కార్యదర్శి జమ్మల సందీప్ గౌడ్, కార్యవర్గ సభ్యులు జమ్మల ప్రశాంత్ గౌడ్, ఏనుగు మహేందర్ రెడ్డి, కావడి నరసింహ, నక్కిరెడ్డి భాస్కర్ రెడ్డి, సలహా దారులు ఎలసాని భూమయ్య యాదవ్, పెంటయ్య



గౌడ్, విగ్రహదాత, బీఆర్ఎస్ నాయకుడు గండి అంజయ్య గౌడ్, మాజీ కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, భవాని మాలధారులు, యువజన సంఘాల సభ్యులు, మహిళలు, భక్తులు అధిక సంఖ్య లో పాల్గొన్నారు.



## టీబీ నిర్మూలన
# లక్ష్యాల సాధనకు కృషి చేయాలి

**వైద్యాధికారులకు డీహెచ్ఓ డా.పుట్ల శ్రీనివాస్ ఆదేశం**

**హైదరాబాద్, అక్టోబర్ 16 (జనం సాక్షి):** హైదరాబాద్ జిల్లాలో టీబీ నిర్మూలన కార్యక్రమాన్ని సమర్థవంతంగా అమలు చేయాలని జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా.పుట్ల శ్రీనివాస్ వైద్యాధి కారులను ఆదేశించారు. గురువారం



హైదరాబాద్ జిల్లా టీబీ నియంత్రణ అధికారి (డీటీసీఓ) కార్యాలయంలో అన్ని టీబీ యూనిట్ల వైద్యాధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన మాట్లాడారు.

టీబీ వ్యాధిగ్రస్తులను ముందస్తుగా గుర్తించి, వ్యాధి నిర్ధారణ జరిగిన వెంటనే చికిత్స ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని డా.పుట్ల శ్రీనివాస్ సూచిం చారు. చురుకైన కేసుల గుర్తింపు కార్యక్రమాలను బలోపేతం చేయాలని, క్షేత్రస్థాయిలో అవగాహన కార్యక్రమాలను విస్తృతం చేయాలని పేర్కొన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన టీబీ నిర్మూలన లక్ష్యాలను నిర్ణీత గడువులోగా సాధించేలా వైద్యాధికారులు ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని ఆదేశించారు. కార్యక్రమాల అమలును ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, వైద్య సేవలను ప్రజలకు మరింత చేరువ చేయాలని సూచించారు.

టీబీ బాధితుల్లో అర్హులైన వారికి డైరెక్ట్ బెనిఫిట్ ట్రాన్స్‌ఫర్ (డీబీటీ) ద్వారా అందించే ఆర్థిక సహాయాన్ని సకాలంలో ప్రాసెస్ చేసి, చెల్లింపులు త్వరగా జరిగేలా చూడాలన్నారు. ప్రతి వైద్యాధికారి బాధ్యతాయుతంగా వ్యవహరిస్తూ, అర్హులైన లబ్ధిదారు లకు ప్రభుత్వ పథకాల ప్రయోజనాలు సకాలంలో అందేలా చర్యలు తీసుకోవాలని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో జిల్లా టీబీ నియంత్రణ అధికారి డా. యాదగిరి, టీబీ నియంత్రణ వైద్యాధికారులు, సిబ్బం ది పాల్గొన్నారు.

